

# ఎల్లో సింగం

YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 316 | పేజీలు 18 | వెల 4/- | గురువారం 6 నవంబర్ 2025


## గవర్నర్‌కు గౌరవ డాక్టరేట్

## సీఎం చంద్రబాబు అభినందనలు




**అమరావతి, నవంబర్ 5(ఎల్లో సింగం):**

కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. బుధవారం హుబ్లీలోని నవనగర్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతోపాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఏపీకు సీఎం చంద్రబాబు


**అమరావతి, నవంబర్ 5(ఎల్లో సింగం):**

లండన్ పర్యటనను విజయవంతంగా ముగించి ఈ రోజు ఉదయం 9.50 గంటలకు ఉండవల్లి చేరుకోనున్న సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే మరో అంతర్జాతీయ పర్యటనను సార్ధకం చేశారు. వ్యక్తిగత పర్యటనగా ప్రారంభమైన ఈ లండన్ యాత్ర, పెట్టుబడుల సమీకరణ, సాంకేతిక సహకారం, విద్య, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో భాగస్వామ్యాలకు కొత్త మార్గాలు తెరిచినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

లండన్‌లోని భారత హైకమిషన్‌లో భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామితో సీఎం చంద్రబాబు సమావేశమై, ఆంధ్రప్రదేశ్–యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య వాణిజ్య, ఆర్థిక, సాంకేతిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పెట్టుబడిదారుల ముందుకు అత్యంత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ముఖ్యమని ఈ చర్చల్లో స్పష్టం చేశారు.

హిందుజా గ్రూప్ చైర్మన్ అశోక్ హిందుజా, యూరప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యువబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో జరిగిన కీలక భేటీలో, ఏపీలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు హిందుజా గ్రూప్ అంగీకరించింది. విశాఖలో ఉన్న పవర్ ప్లాంట్ సామర్థ్యాన్ని మరో 1,600 మెగావాట్లకు విస్తరించడమే కాక, రాయలసీమలో సౌర, పవన విద్యుత్ యూనిట్లు, కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, లైట్ వెహికిల్స్ తయారీ ప్లాంట్, రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ ఏర్పాటుకు కూడా ఒప్పందాలు కుదిరాయి. గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకోసిస్టమ్ దిశగా ఏపీకి మద్దతుగా హిందుజా గ్రూప్ ముందుకొచ్చింది.

అంతేకాదు, రోల్స్ రాయస్ సంస్థ సీటీఓ నిక్కీ గ్రేడీ స్మిత్‌తో సీఎం చంద్రబాబు సమావేశమై, ఓర్వకల్లులో మిలిటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల ఎంఆర్ఓ యూనిట్ స్థాపనపై చర్చించారు. SRAM-MRAM గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీ, శామ్కో హెూల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ సంపత్ కుమార్ మల్లాయలతో కూడా ఆయన భేటీ అవుతూ, ఏపీలో పెట్టుబడుల అవకాశాలను వివరించారు.



లండన్ పర్యటనలో మరో విశిష్ట ఘట్టం చోటు చేసుకుంది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం రంగాల్లో చేసిన కృషికి గుర్తింపుగా నారా చంద్రబాబు నాయుడు "డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025" అవార్డును అందుకోగా, హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. లండన్‌లోని ప్రతిష్టాత్మక "ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్" నిర్వహించిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం పాల్గొన్నారు.

ఇదే వేదికపై నారా భువనేశ్వరి కూడా రెండు విశిష్ట అవార్డులను అందుకున్నారు – సేవాస్ఫూర్తికి ఒకటి, నారీశక్తికి మరొకటి. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలను వివరించిన భువనేశ్వరి, "సేవే మన నిజమైన బలం" అంటూ హాజరైన వారిని ప్రేరేపించారు.



## రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళా

# 78వేలమందికి ఉద్యోగాలు

- జాబ్ మేళాల ద్వారా భారీ ఉపాధి సృష్టి
- ఇండస్ట్రీ కనెక్ట్‌తో ఐటీఐ, పాలిటెక్నిక్‌లకు కొత్త ఊపు
- అభ్యాసం - పరిశ్రమల అవసరాల సమన్వయం
- గ్లోబల్ అవకాశాల కోసం విదేశీ భాషా శిక్షణ
- నైపుణ్యాభివృద్ధి అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై దృష్టి
- రాష్ట్రస్థాయి న్యాక్ సెంటర్ ప్రతిపాదన
- స్కిల్ డెవలప్ మెంట్ పై మంత్రి నారా లోకేష్ సమీక్ష

## 27న సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు!

- ❑ డిసెంబర్ 5న మెగా పిటిఎంకు ఏర్పాట్లు చేయండి
- ❑ డిఇఓలు, ఎంఇఓలు క్షేత్రస్థాయిలో పాఠశాలల పనితీరు పరిశీలించాలి
- ❑ రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సదుపాయాల అభివృద్ధి
- ❑ ఎన్ఎమ్ఎంఎస్ స్కాలర్‌షిప్ అండ్ యువ ప్రతిభా ప్రోత్సాహం
- ❑ విద్యాశాఖపై రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

ఇకపై ప్రతి శుక్రవారం

## ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్

- పార్టీ నాయకులతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు టెలీ కాన్ఫరెన్స్

## ఉన్నత విద్యలో సంస్కరణల దిశగా లోకేష్ దూకుడు



- యూనివర్సిటీల పరిపాలనలో సమగ్రతకు యూనిఫైడ్ యాక్ట్
- పారదర్శకత, సమన్వయం కోసం మంత్రి ఆదేశాలు
- పాఠ్యప్రణాళికలో ప్రక్షాళన - పరిశ్రమల అవసరాలకు తగిన మార్పులు
- విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దృష్టి
- యూనివర్సిటీలు, ఐటిఐలు పరిశ్రమలతో అనుసంధానం తప్పనిసరి
- కేజీ నుండి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ సిస్టమ్
- యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో 100% ప్రాంగణ నియామకాలు లక్ష్యం
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు
- ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం

# అమ్మా.. నువ్వెక్కడ?

- భర్త తాగుడు, భార్య ఆత్మహత్య
- అనాధలైన ఇద్దరు చిన్నారులు
- కుటుంబ భారంతో ముగిసిన జీవితం
- తల్లి లేని చిన్నారుల కంటతడి

**కడప, నవంబర్ 5(ఎల్లో సింగం):**

కుటుంబ భారాన్ని మోయాల్సిన కుటుంబ పెద్ద తాగుడుకు బానిసై కుటుంబ పోషణ విస్మరించిన భర్త, కుటుంబ పోషణ భారం భరించలేక ఓ వివాహిత మహిళ ఉరి వేసుకుని బలన్మరణం చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఈదుల ముష్టూరు గ్రామంలో చోటు చేసుకోండి. బుధవారం ఎస్సై సోమశేఖర్ తెలిపిన సమాచారం మేరకు కడప జిల్లా సింహాద్రిపురం మండలం నడివెలగల గ్రామానికి చెందిన గాయత్రి, ఈదుల ముష్టూరు బీసీ కాలనీలో నివాసముంటున్న హరికుమార్కు ఆరు సంవత్సరాల కిందట వివాహం జరిగింది. వీరికి నాలుగు, రెండు సంవత్సరాలు వయసు ఉన్న ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరికున్న రెండు ఎకరాల పొలమును పొలంను సాగు చేసుకుంటూ, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారిని, పంటల సాగుకు గాయత్రీ తన తల్లిదండ్రుల ద్వారా ఆర్థిక సాయం తీసుకుంటూ జీవనం సాగించేవారు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసైన భర్త హరికుమార్ వేధింపులు, కుటుంబ పోషణ తదితర సమస్యలు చాలా భారంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో తన ఇద్దరు కుమారులను కాలనీలోని తమ బంధువుల ఇంటి వద్ద వదిలేసి ఇప్పుడే వస్తానంటూ వెళ్లి ఇంట్లో ఫ్యాను కొక్కికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పిల్లలు ఏడుస్తున్న తల్లి రాకపోవడంతో రాములమ్మ అనే మహిళ గాయత్రి ఇంటి వద్దకు వెళ్లి తలుపులు తెరిచి చూడగా ఉరికి వేలాడుతూ విగతజీవిగా కనిపించింది. వెంటనే కేకలు వేయడంతో కాలనీవాసులు అక్కడకి చేరుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై సోమశేఖర్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. వివరాలను ఆరా తీశారు కేసు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అభం శుభం తెలియని చిన్నారులు అనాదులయ్యారని అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది.



# ఉన్నత విద్యలో సంస్కరణల దిశగా లోకేష్ దూకుడు

- యూనివర్సిటీల పరిపాలనలో సమగ్రతకు యూనిఫైడ్ యాక్ట్
- పారదర్శకత, సమన్వయం కోసం మంత్రి ఆదేశాలు
- పాఠ్యప్రణాళికలో ప్రక్షాళన - పరిశ్రమల అవసరాలకు తగిన మార్పులు
- విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దృష్టి
- యూనివర్సిటీలు, ఐటిఐలు పరిశ్రమలతో అనుసంధానం తప్పనిసరి
- కేజీ నుండి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ సిస్టమ్
- యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో 100% ప్రాంగణ నియామకాలు లక్ష్యం
- ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెంపు.. వారాంతపు పరీక్షలతో నాణ్యత పెంపు
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు
- ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశం



**ఉండవల్లి, నవంబర్ 3(ఎల్లో సింగం):** ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పరిపాలనకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదు. అమీర్ పేటలో నాలుగు నెలల కోచింగ్‌తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారును ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్ తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కశాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీపైనా సమావేశంలో చర్చించారు. సమర్ద్, ఈ - గవర్నెన్స్ పైనా సమావేశంలో చర్చించారు. యూనివర్సిటీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని యూనివర్సిటీల్లో స్టూటెండ్ ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టండి**

ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్ లో చేపట్టిన సంస్కరణలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఇకపై అన్ని గ్రూపులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడంతో పాటు ట్రాకింగ్ వ్యవస్థను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వృత్తి విద్య కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులను ట్రాకింగ్ చేయాలి. ప్రైవేటు కాలేజీలకు అనుమతులపై కాలపరిమితి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపైనా మంత్రి సమీక్షించారు. ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ప్రైవేటు యూనివర్సిటీలపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కళాశాల విద్యాశాఖ డైరక్టర్ నారాయణ భరత్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలు..

# 78వేలమందికి ఉద్యోగాలు



- జాబ్ మేళాల ద్వారా భారీ ఉపాధి సృష్టి
- ఇండస్ట్రీ కనెక్ట్‌తో ఐటీఐ, పాలిటెక్నిక్‌లకు కొత్త ఊపు
- అభ్యాసం - పరిశ్రమల అవసరాల సమన్వయం
- గ్లోబల్ అవకాశాల కోసం విదేశీ భాషా శిక్షణ
- నైపుణ్యాభివృద్ధి అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై దృష్టి
- నైపుణ్యం పోర్టల్ త్వరలో ప్రారంభం
- రాష్ట్రస్థాయి న్యాక్ సెంటర్ ప్రతిపాదన
- స్కిల్ డెవలప్ మెంట్ పై మంత్రి నారా లోకేష్ సమీక్ష

**అమరావతి, నవంబర్ 5(ఎల్లో సింగం):** రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 406 జాబ్ మేళాల ద్వారా 78వేలమంది యువతకు ఉద్యోగాలు లభించినట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై మంత్రి నారా లోకేష్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జాబ్ మేళాల్లో మరిన్ని సంస్థలను భాగస్వాములను చేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేలా చూడాలని అన్నారు. గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా డిజిటల్, ఎఐ సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. అధునాతన సాంకేతికతలపై ప్రపంచస్థాయి సంస్థలతో భాగస్వామ్యం కోసం కేంద్రప్రభుత్వ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా వస్తున్న పరిశ్రమలు, వాటి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఐటిఐ, పాలిటెక్నిక్‌ల కరిక్యులమ్‌లో మార్పులపై దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్ మెంట్ అధికారులు మాట్లాడుతూ... రాష్ట్రంలో పాలిటెక్నిక్ చదివిన వారిలో 94.6, ఐటిఐలలో 98శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. యువతకు బ్లూకాలర్ ఉద్యోగావకాశాల కోసం 30 ఇండస్ట్రీ ఎలైడ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. 12 మోడల్ కెరీర్ సెంటర్ల ద్వారా 1,22,575 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. విదేశీ ఉద్యోగావకాశాలను పెంచేందుకు రాష్ట్రంలో జర్మన్, ఇటాలియన్, జపనీస్, కొరియన్ భాషల్లో శిక్షణ కోసం ఇఫ్లూతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఓంక్యాప్ ద్వారా 1300మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 5 క్లస్టర్ల పరిధిలోని 16 సెక్టార్లలో 273 పారిశ్రామిక సంస్థలతో ఐటిఐ, పాలిటెక్నిక్ లను అనుసంధానం చేసినట్లు చెప్పారు. ల్యాబ్ స్పాన్సర్ షిప్ కోసం 17పరిశ్రమలు ముందుకు వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 16 ఇండస్ట్రియల్ క్లస్టర్ల పరిధిలో 16 పెద్ద సంస్థలను గుర్తించి పాలిటెక్నిక్, ఐటిఐలతో అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రస్థాయి న్యాక్ సెంటర్ ను మంగళగిరిలో ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై ఐటిఐలలో 30, పాలిటెక్నిక్ కళాశాలలో 23 యాడ్ ఆన్ కోర్సులను ప్రవేశపెట్టామని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఐటిఐ, పాలిటెక్నిక్ లకు విద్యార్థులకు సంబంధించి 95శాతం అపార్ ఐడి అథెంటికేషన్ పూర్తయినట్లు చెప్పారు. యువతకు అత్యంత ఉపయుక్తంగా తీర్చిదిద్దిన నైపుణ్యం పోర్టల్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, ఓంక్యాప్ అడ్వైజర్ సీతా శర్మ, సీడ్యాప్ సిఈఓ నారాయణ స్వామి పాల్గొన్నారు.



విజయవాడలో చేనేత వస్త్ర ప్రదర్శన

## 'వసంతం-2025'ను ప్రారంభించిన మంత్రి లోకేష్

**విజయవాడ, నవంబర్ 5(ఎల్లో సింగం):** విజయవాడ ఎంజీ రోడ్డులోని శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'వసంతం-2025' చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 'వసంతం-2025' పేరుతో రెండు రోజుల వార్షిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత, చేతివృత్తుల కార్మికులు తయారుచేసిన వివిధ ఉత్పత్తులను 70కిపైగా స్టాల్స్ లో ఏర్పాటుచేశారు. ఆయా స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' నూతన చేనేత బ్రాండ్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రటరీ ఎస్.రంజన, ఇతర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సుజాత, సౌభాగ్యలక్ష్మి, పద్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# 27న సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు!

- డిసెంబర్ 5న మెగా పిటిఎంకు ఏర్పాట్లు చేయండి
- డిఇఓలు, ఎంఇఓలు క్షేత్రస్థాయిలో పాఠశాలల పనితీరు పరిశీలించాలి
- రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సదుపాయాల అభివృద్ధి
- ఎన్ఎమ్ఎంఎస్ స్కాలర్‌షిప్ అండ్ యువ ప్రతిభా ప్రోత్సాహం
- విద్యాశాఖపై రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



**అమరావతి, నవంబర్ 5(ఎల్లో సింగం):** అధునాతన విద్యావిధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78మంది బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలను ఈనెల 27వతేదీన సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై మంత్రి లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈనెల 27నుంచి డిసెంబర్ 2వతేదీ వరకు వారంరోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు సింగపూర్‌లోని ప్రముఖ స్కూళ్లను సందర్శించాలి, అక్కడి అధునాతన సాంకేతికలతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, క్లాసు రూముల్లో వాతావరణం తదితరాలపై పూర్తిస్థాయి అధ్యయనంచేసి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుకు మనం ఏం చేయగలమో నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి. గత ఏడాది మాదిరిగానే డిసెంబర్ 5వతేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్‌ను రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందులో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలి. విద్యార్థుల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా లీప్ యాప్‌ను డిజైన్ చేశాం, దీని పై విస్తృతంగా ప్రచారం చెయ్యాలని అన్నారు. డిఇఓ, ఎంఇఓలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి. ఈ–ఆఫీసును బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలి. లీప్–1 గైడ్ లైన్స్‌కు అనుగుణంగా ఎఫ్.ఎల్.ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై వందరోజుల కార్యాచరణను సిద్ధం చేయండి. రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్ స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. నేషనల్ బెంచ్ మార్కుకు అనుగుణంగా పరక్, ఇతర విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా భవిత ఆటిజం సపోర్టు సెంటర్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీపై దృష్టిపెట్టాలి. ఇందుకోసం ఏర్పాటుచేసిన శాసనసభ్యుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్పులకు ఎంపికకు అవసరమైన 8వతరగతి విద్యార్థులను చైతన్యపర్చి వారికి ప్రోత్సాహం కల్పించాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు సూచించారు. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్ లైబ్రరీల బలోపేతం, పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరులశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఇకపై ప్రతి శుక్రవారం

## ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి



- పార్టీ లైన్ దాటిన నాయకులపై కఠిన చర్యలు
- క్రమశిక్షణతో పని చేయండి
- 15వ తేది లోపు నియామకాలు పూర్తి చేయాలి
- కూటమి నాయకులతో సఖ్యతతో ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టాలి
- వైసీపీ దుష్ప్రచారాలకు లొంగకుండా నిజాలు ప్రజలకు చేరవేయాలి
- పార్టీ నాయకులతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు టెలీ కాన్ఫరెన్స్

**మంగళగిరి, నవంబర్ 5(ఎల్లో సింగం):** నియోజకవర్గాల్లో సరిగ్గా గ్రీవెన్స్ నిర్వహించడం లేదని, నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించివుంటే మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌కు 4వేల మంది ఎందుకు వస్తారు అని నాయకులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు మండిపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్యటించిన ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి అని ఆదేశించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. నవంబర్ 15వ తేది లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు.

15వ తేది లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షులు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కృతి. క్రమశిక్షణకు మారు పేరు తెలుగుదేశం పార్టీ. కొందరి నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ.. క్యాడర్ ను కలుపుకుంటూ.. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని సూచించారు.

కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తుంది.. అందరూ సఖ్యతతో పనిచేయాలి.. సంయమనం పాటించండి.. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండంతో పాటు వైసీపీ దుష్ప్రచారాలకు ప్రజలు ప్రభావితం కాకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయండని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### దుబాయ్‌లో ముగిసిన

## మంత్రి నారాయణ పర్యటన

- మూడు రోజుల వ్యాపార పర్యటన
- వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ బీఆ ఫెసిలిటీ
- భారీ నిర్మాణాల్లో టెక్టాన్ ఇంజనీరింగ్ భాగస్వామ్యం
- కార్బోనాటిక్ కంపెనీ - మైనింగ్, నౌకా అండ్ ఏవియేషన్ పెట్టుబడులు
- ఏపీలో పెట్టుబడుల సాధన
- 14,15 తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని కోరిన మంత్రి
- దుబాయ్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న మంత్రి నారాయణ

**దుబాయ్/అమరావతి, నవంబర్ 5(ఎల్లో సింగం):** ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ కంపెనీలు ఆసక్తి కనబరిచాయి.ఈ మేరకు మంత్రి నారాయణతో ఆయా కంపెనీల ప్రతినిధులు వివిధ అంశాలపై చర్చించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్న పారిశ్రామిక విధానాలు తమకు ఎంతగానో ఉపయోగపడతాయనే అభిప్రాయాన్ని మంత్రి ఎదుట వ్యక్తం చేసారు...రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మంత్రి నారాయణ,అధికారుల బృందం మూడు రోజులుగా దుబాయ్ లో పర్యటించింది...వివిధ రంగాలకు చెందిన పలు కంపెనీల పారిశ్రామిక వేత్తలతో సమావేశాలతో మంత్రి బిజీగా గడిపారు..రాష్ట్రంలో వ్యాపారాభివృద్ధికి అనుకూలమైన అంశాలను మంత్రి నారాయణ దుబాయ్ పారిశ్రామికవేత్తలకు వివరించారు.

మూడో రోజు పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం దుబాయ్ లోని షార్జా చాంబర్ కు వెళ్లారు మంత్రి నారాయణ. ఇక్కడ ఫెసిలిటీ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు...ఈ కంపెనీ వేస్ట్ మేనేజ్ మెంట్,రికవరీ ప్లాంట్ ల ఏర్పాటుతో పాటు వైద్య రంగంలో ప్రపంచ ప్రసిద్ధి పొందింది...యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో ఉన్న మున్సిపాల్టీల్లో చెత్త సేకరణ,ప్రాసెసింగ్ చేస్తున్న విధానాన్ని బీఆ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు..ఆంధ్రప్రదేశ్ లోని మున్సిపాల్టీలను డంపింగ్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న అంశాన్ని మంత్రి నారాయణ కంపెనీ ప్రతినిధులకు వివరించారు.రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ల ఏర్పాటుకు ముందుకు రావాలని బీఆ కంపెనీ ప్రతినిధులను మంత్రి ఆహ్వానించారు. మధ్యాహ్నం అజ్మాన్ లో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ ఎండీ ఎస్.లక్ష్మణ్‌తో మంత్రి నారాయణ,అధికారుల బృందం సమావేశమయింది.విద్యుత్,ఆయిల్,గ్యాస్ తో పాటు భారీ నిర్మాణాల ప్రాజెక్ట్ ల్లో ఈ కంపెనీకి 22 ఏళ్ల అనుభవం ఉంది.రిజర్వాయర్లు,పంపింగ్ స్టేషన్లు,ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ల నిర్మాణంలో ప్రపంచంలో అనేక దేశాల్లో ప్రాజెక్ట్‌లు చేపట్టింది...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జరగుతున్న అభివృద్ధి,గత 15 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్ట్ ల వివరాలతో పాటు అమరావతి నిర్మాణం గురించి టెక్టాన్ కంపెనీ ప్రతినిధులతో చర్చించారు.అమరావతి నిర్మాణంలో పలు ప్రాజెక్ట్ ల నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు...ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు టెక్టాన్ కంపెనీ ఆసక్తి కనబరిచింది. సాయంత్రం దుబాయ్ లోని కార్బోనాటిక్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు...అమెరికా కేంద్రంగా ఉన్న ఈ సంస్థ మైనింగ్,విద్యుత్ రంగాలతో పాటు షిప్ బిల్డింగ్,ఇన్ లాండ్ వాటర్ వేస్,ఏవియేషన్ ప్రాజెక్ట్స్ లో ప్రపంచ ప్రసిద్ధిగాంచింది.శ్రీలంక,జాంబియాతో పాటు 5 దేశాల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తుంది..ఏపీలో నౌకల నిర్మాణం,ఏవియేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు కార్బోనాటిక్ సంస్థ ఆసక్తి కనబరిచింది. మూడు రోజులుగా దుబాయ్ లోని అనేక ప్రసిద్ధ కంపెనీల చైర్మన్ లు,సీఈవోలతో సమావేశాలతో మంత్రి నారాయణ బిజీగా గడిపారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఏపీలో పారిశ్రామిక రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న అంశాన్ని అక్కడి పెట్టుబడిదారులకు వివరించారు.విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు కంపెనీల ప్రతినిధులను హాజరుకావాలని ఆహ్వానించారు. దుబాయ్ పర్యటన ముగించుకుని బుధవారం రాత్రికి మంత్రి నారాయణ బృందం హైదరాబాద్ చేరుకుంది...ఈ పర్యటనలో మంత్రి నారాయణ వెంట సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు,మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

# కలలు కనండి.. గెలుపు సాధించండి!

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విద్యార్థినులకు ప్రేరణ

- **శ్రీకాకుళం ఉమెన్స్ జూనియర్ కళాశాలలో 99 లక్షల భవన సముదాయం ప్రారంభం**
- **విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి మంత్రిగా కాక సోదరుడిగా మమకారం**
- **విద్యారంగం విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది**



**శ్రీకాకుళం, నవంబర్ 5(ఎల్లో సింగం):**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం శ్రీకాకుళం ఉమెన్స్ జూనియర్ కళాశాలలో 99 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు భవన సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో ప్రారంభించారు. విద్యార్థినులతో సోదరుడిలా మమకారం పంచుకుంటూ, విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అంతకుముందు శ్రీకాకుళం ఉమెన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి మాట్లాడుతూ  తన తల్లి చదివిన కళాశాల ఇది అని.. ఇలాంటి కళాశాలకు తాను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని.. గత మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోనే స్పష్టం చేసినట్టు తెలిపారు. ఆ హామీకి అనుగుణంగానే ఈ కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు తెలిపారు. 1300 వందల మంది విద్యార్థులు గల ఈ కళాశాల రాష్ట్రంలోనే 3వ అతి పెద్దది అని గుర్తు చేశారు. ఈ స్థాయి వైభవం ఉన్నా.. వసతుల లేమి తనను కలవరపెట్టిందని తెలిపారు. విద్యార్థులకు సరిపడా భవనాలు లేక ఇన్నాళ్ళు ఇబ్బందులు పడ్డారని, ఇకపై ఆ సమస్య ఉండదని తెలిపారు.

శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందాలి అంటే పరిశ్రమలు, ఇండస్ట్రీతో పాటు సమానంగా యువత విద్య  విషయంలో కూడా విశేషంగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థినిలు ఇంటర్ తర్వాత కూడా ఉన్నత విద్యను కొనసాగించాలని కోరారు. ఇందుకు తోడ్పాటుగా ఓ సోదరుడిగా తానున్నానన్న భరోసాను కేంద్ర మంత్రి ఇచ్చారు.

రాష్ట్రంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగం విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని.. స్కూల్స్ దత్తత, ప్రత్యేక నాణ్యమైన మధ్యాహ్న భోజనం.. ఇలా అన్ని విషయాల్లో వృద్ధి సాధిస్తోందనీ తెలిపారు. క్రికెట్ ప్రపంచకప్ ను సాధించిన ఇండియన్ ఉమెన్ క్రికెట్ టీమ్ ఇచ్చిన స్ఫూర్తితో దేశంలో విద్యార్థినిలు ముందుకు సాగాలని.. అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

ఈ సంధర్భంగా అక్కడే కూర్చున్న విద్యార్థులతో కేంద్ర మంత్రి ముచ్చటించారు. అందుతున్న సదుపాయాలు.. కావలసిన మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి స్థాయి వ్యక్తి.. సభా వేదిక ఎదురుగా తమతో పాటు నేలపై కూర్చొని తమ సాధకబాధకాలు తెలుసుకోవడంతో విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్, కూటమి పార్టీ నాయకులు , స్థానికులు తదితరులు  పాల్గొన్నారు.

# ఆనాడు బీసీలు గుర్తుకు రాలేదా...?

- **జగన్‌పై మంత్రి సవిత ఫైర్**
- **సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిన ఘనత నీదే**
- **ఇదేమిటని ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టులకు పాల్పడలేదా..?**
- **కల్తీ మద్యం వెనుక ఉన్నది జోగి రమేష్**
- **ఈ మాటన్నది ఏ1 జనార్ధనావు**
- **బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు**
- **టీడీపీతోనే బీసీల అభ్యున్నతి**
- **రూ.1000 కోట్లతో ఆదరణ 3.0**
- **చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందజేస్తాం : మంత్రి సవిత**
- **ముగిసిన వివిధ బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్ షాప్**



**విజయవాడ, నవంబర్ 5(ఎల్లో సింగం):**
'కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్ అరెస్టయినప్పుడు బీసీలు గుర్తుకొచ్చారా.. మీ పాలనలో వెనుకబడిన తరగతులపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేసినప్పుడు ఏమైంది నీ మొసలి కన్నీరు..?' అంటూ జగన్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రశ్నించారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, అయిదేళ్ల పాటు అన్ని విధాలా వెనుబడిన వర్గాలను అణగదొక్కిన ప్రబుద్ధుడు జగన్ అని మండిపడ్డారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తోందని, దీనిలో భాగంగానే రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ పథకం కింద కుల, చేతివృత్తులవారికి ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించనున్నామని మంత్రి సవిత వెల్లడించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో నిర్వహిస్తున్న బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్ షాప్ ముగింపు సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆది నుంచి బీసీల సంక్షేమానికి టీడీపీ అవిరళ కృషి చేస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు బీసీల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోగాని, విభజిత ఏపీలో గాని ఎన్నడూ లేనివిధంగా బీసీల అభ్యున్నతికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో రూ.47,456 కోట్లు కేటాయించారన్నారు. ఇదొక చరిత్రన్నారు. బీసీ విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, బీసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేస్తున్నామని తెలిపారు. గతంలో ఆదరణ 1.0, ఆదరణ 2.0 పథకాలను సీఎం చంద్రబాబు అమలుచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మరోసారి ఆదరణ 3.0 పథకాన్ని ప్రారంభించడానికి చర్యలు ప్రారంభించారని, ఇందుకోసం రూ.1000 కోట్లు కేటాయించారని వెల్లడించారు. ఆదరణ 3.0 పథకంలో భాగంగా కుల, చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఏయే వృత్తుల వారికి ఎటువంటి పరికరాలు కావాలో తెలుసుకోవడమే ఈ వర్క్ షాపు ప్రధానోద్దేశమన్నారు. కుల, చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందజేసి, శాశ్వత ఉపాధి కల్పించడమే సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన ఉద్దేశమన్నారు.

### బీసీల పేరుతో డైవర్షన్ రాజకీయాలు

స్వార్థపూరిత రాజకీయాలకు జగన్ రెడ్డి కేరాఫ్ అడ్రాస్ అని మంత్రి సవిత మండిపడ్డారు. అధికారంలో ఉన్న అయిదేళ్ల బీసీలను అన్ని విధాలా వేధింపులకు పాల్పడి, వారికి నరకం చూపిన ప్రబుద్ధుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించాడని, ఇదేమిటని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేయించిన చరిత్ర ఆయనదేని అన్నారు. కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్ ను పోలీసులు అరెస్టు చేయడంతో బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెర తీశాడన్నారు.

### బీసీల ద్రోహి జగన్

జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాలపై వేధింపులకు పాల్పడినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా..? అని మంత్రి సవిత ప్రశ్నించారు. బీసీ నిధులు పక్కదారి పట్టించడంపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో, ఆ సంఘ నాయకులైన ప్రస్తుత మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడి వంటి వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినప్పుడు వెనుబడిన తరగతులు వారు గుర్తుకు రాలేదా..? అని నిలదీశారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, వారిని అన్ని విధాల అణచివేసిన చరిత్ర జగన్ దేనన్నారు. ఆయన బీసీల ద్రోహి అని మండిపడ్డారు. కల్తీ మద్యం తయారీలో జోగి రమేష్ ఉన్నట్లు ఏ 1 జనార్ధనరావు పోలీసులకు చెప్పాడన్నారు. జనార్ధనరావు ఎవరో జోగి రమేష్ కు తెలియదని జగన్ చెబుతున్నాడన్నారు. తాను, జనార్ధనరావు ఫ్యామిలీ ఫ్రెండ్స్ మని జోగి రమేష్ అంటున్నాడని, ప్రజలు ఎవరి మాటలు నమ్మాలని మంత్రి సవిత ప్రశ్నించారు. జోగి రమేష్ పై ఉన్న ప్రేమ బీసీలపై జగన్ కు లేదన్నారు. బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో కక్ష సాధింపులకు తావేలేదన్నారు. కల్తీ మద్యం తయారీలో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### కౌండిన్య మహార్షికి ఘన నివాళులు

అంతకుముందు బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల సమావేశంలో డిన్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మంత్రి సవిత ఘన నివాళురల్పించారు గౌడ కులస్తులకు కౌండిన్య మహర్షి మూల పురుషుడని, ఆయన వేదపండితుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకటగురుమూర్తి, రెడ్డి అనంతకుమారి సహా 17 మంది చైర్మన్లు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆగళిమండలంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక



మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆగళి మండలానికి చెందిన హళ్ళికేర గొల్ల హట్టి గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప చిత్తప్ప ముకుందప్ప ఆనంద్ ముద్లప్ప వీరితోపాటు 20 కుటుంబాలు వైసిపి పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. వారికి పసుపు కండువ కప్పి తెలుగుదేశం పార్టీ లోకి  మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆహ్వానించి గ్రామంలో నాయకులు అందరూ కలిసి సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, జయప్ప, కృష్ణప్ప, నాయకులు పాల్గొన్నారు.



# పోలవరం విలీన మండలాల సమస్యలపై మంత్రి లోకేష్‌కు వినతి

## - పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్

రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ %=ు+ూ% మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ గారిని కలిసి పోలవరం విలీన మండలాలైన కూనవరం %ఎ=% పురం చింతూరు ఏటపాక మండలాల్లో ఉన్న పోలవరం R&Rప్యాకేజ్ లో వస్తున్న సమస్యల గురించి ఇంకా కొన్ని మండలాల్లో జరగవలసిన భూసేకరణ గురించి వాటి పరిహారం గురించి నారా లోకేష్ గారికి వివరించడం జరిగింది అదేవిధంగా ప్రతి సంవత్సరం వచ్చే శబరి గోదావరి నదుల వరదల వలన ఇబ్బందుల పడుతున్న గ్రామాల గురించీ ఆ గ్రామాలలో ఉన్న సమస్యలు గురించి వివరించి ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని లోకేష్ గారిని కోరడం జరిగింది అదేవిధంగా కూనవరం మండలంలో మొదటి కాంటూరు 41.15 పరిధిలోకి రాని గ్రామాలు పోచవరం కాచవరం పంచాయతీలు వీటిని 2006 లో రెవెన్యూ శాఖ వారు మెరూన్ గ్రామాలుగా ప్రకటించిన పిదప ఈ పంచాయతీలకు కాంటూరు లెక్కలు ప్రకారం కాకుండ సబ్ మెర్జ్ గ్రామాలుగా గుర్తించి %=ఉ=% ప్యాకేజ్ వర్తించేలా చూడాలని లోకేష్ గారిని కోరడం జరిగింది అదేవిధంగా వెంకటాయపాలెం కరకగూడెం చుచిరేవులగూడెం దూగుట్ట గొమ్ముగూడెం అదేవిధగా శబరి నది ప్రవాహం ఉన్న ప్రాంతం లో ఉన్న అభిచర్ల రేగులపాడు మరికొన్ని ప్రవాహం ఉన్న ప్రాంతం లో ఉన్న అభిచర్ల రేగులపాడు మరికొన్ని గ్రామాలులో శబరి నది వరద వలన తరచూ వచ్చే సమస్యలు గురించి వివరించడం జరిగింది అదేవిధంగా ఏటపాక మండలంలో మొదటి 41.15 కాంటూరు పరిధిలోకి ఒక్క గ్రామం కూడా రాకపోవటం చాలా బాధాకరం అని నందిగామ మురుమూరు గన్నవరం నెల్లిపాక చోడవరం ఇలా మరికొన్ని గ్రామాలను ప్రయారిటీ గ్రామాలుగా చేర్చి ఆ గ్రామాలలో భూసేకరణ చేసి పరిహారం మరియు R &R ప్యాకేజ్ ఇచ్చి అక్కడి ప్రజల సమస్యలను తీర్చాలని అందుకు తగినట్టుగా ఈ నాలుగు మండలాల్లో మరొక్క సారి క్షేత్రస్థాయిలో లైడార్ సర్వే చేసి గోదావరి శబరి నదుల వరదలకు ముంపుకు గురి అయ్యే గ్రామాల వాస్తవ లెక్కలు తీసి పోలవరం విలీన మండలాల ప్రజలను ఆదుకోవాలని నారా లోకేష్ గారిని కోరడం జరిగింది దీనికి నారా లోకేష్ గారు స్పందించి పోలవరం విలీన మండలాల్లో పోలవరం ప్యాకేజ్



సమస్యలను మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది

# విద్యార్థుల యోగ క్షేమాలపై అశ్రద్ధ సహించను..

## ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి

రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి) :పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాల పై సంభంధిత యాజమాన్యం పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి ఆదేశించారు. స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ను బుధవారం ఆమె ఆకస్మికంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహాల్లోనూ, పాఠశాల లోనూ విద్యాభ్యాసం చేసే విద్యారులపై పూర్తి పర్యవేక్షణ బాధ్యత యాజమాన్యం వహించాలని సూచించారు. మంగళవారం సాయంత్రం ఈ పాఠశాలలో చదువుతున్న 8 వ తరగతి విద్యార్థిని అదృశ్యం అయినట్లు తెలుసుకున్న ఆమె హుటాహుటీన సంభ%శీ%దిత పాఠశాలను పర్యవేక్షణ చేశారు. అదృశ్యం అయిన విద్యార్థిని వాళ్ళ ఇంటికి వెళ్లిందని మరలా పాఠశాలకు తీసుకు వచ్చినట్లు యాజమాన్యం తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా యాజమాన్యం వెంటనే స్పందించాలని లేని పక్షములో శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.





అదృశ్యమై తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థినితో మాట్లాడి చక్కగా చదువుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనకు తెలియ జేస్తే పరిస్కారం చేస్తానని సూచించారు. అలాగే పాఠశాల సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులతో అనుసరించాల్సిన విధానం పై అవగాహనా కల్పించారు. విద్యార్థుల మానసిక పరిస్థితులు బట్టి వ్యవహారించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చాలా మంచిగా వ్యవహారం చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న ఆహార పట్టికను పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సాగాలని యాజమాన్యానికి సూచించారు. ప్రస్తుత పరిస్థితులు రీత్యా పాఠశాల ఆవరణలు చాలా పరిశుభ్రత గా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ విద్యార్థిపై తరగతిగది ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద వహించాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరము మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. వంటసాలను పరిశీలించిన ఆమె పలు సూచనలు చేశారు. కాసేపు విద్యార్థుల తో ముచ్చటించిన ఆమె వారికి అందుతున్న రాయితీలపై ఆరా తీశారు. ఏక రూప దుస్తులు అందించారా ఎన్ని జతలు అందించారు. అలాగే ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా లేదా మంచిగా ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మండలం పార్టీ అధ్యక్షులు అప్పాజీ, పుత్సల గురునాధరెడ్డి, జనసేన మండలపార్టీ అధ్యక్షులు మళ్ళా దుర్గాప్రసాద్, అరకు టి ఎన్ ఎస్ ఎఫ్ సభ్యులు దూడ ప్రణీత్, తెలుగు యువత అధ్యక్షులు మళ్ళా బాలరామ్, ఉప సర్పంచ్ పల్లాల భూపతి రెడ్డి, సీనియర్ నాయకులు ఎరుబండి రాంబాబు, %ంఎ% మస్తాన్, జనసేన యూత్ అధ్యక్షులు బి. సత్య, బి. శివరాజు, ఐ టి డి పి మండల కన్వీనర్ పాము రాంబాబు, ఎంపీడీఓ కిషోర్, %ూుబొూ% జి. తులసి దాస్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి లక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ గ్రౌండ్ లో గుంతలు గ్రావెల్ తో చదును చేయించిన

### ఓల్డ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

రాజాం ఎల్లో సింగం

స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ ఆవరణలో ఏర్పడిన గుంతలను ఓల్డ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు గ్రావెల్ తో చదును చేయించారు. సుమారు 30 ట్రాక్టర్ల గ్రావెల్ వేయించారు.



అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొత్త సాయి ప్రశాంత్ కుమార్, బివి అచ్యుతకుమార్, సభ్యులు గట్టి పాపారావు, యువి చంద్రశేఖర్, మహంతి సత్యనారాయణ, దామెర రాజా. యామాన బాస్కరరావు, నీలకంతేశ్వర యాదవ్ తదితరులు పనులు చేయించారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వర్షం పడితే నీరు రోజుల తరబడి ఉండిపోతోంది. దీంతో సమస్య తలెత్తుతోంది. దీనిని గుర్తించిన ఓల్డ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు గ్రావెల్ వేయించి చదును చేయించడం ముదావహమంటూ వారిని ప్రిన్సిపాల్ డి. రామారావు, అధ్యాపకులు అభినందించారు. వారి సేవను కొనియాడారు.

## కార్తీక పౌర్ణమికి ప్రగతి నగర్ శివాలయంలో భక్తుల రద్దీ

### ప్రత్యేక పూజలు చేసిన కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతినగర్ శివాలయంలో బుధవారం కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏ.ఎస్.ఐ. బి.వి.ఆర్.రఘు ,పిసి భూక్యా జయాత్ర%శీ%, మద్దినేని వెంకటేశ్వర్లు,చౌరంగి శ్రీనివాస్, జడల కోటేశ్వరరావు లకు ఆలయ పూజారి కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆశీర్వచనములు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కు లు తీర్చుకున్నారు.

# అందరి సమన్వయంతో .... జిల్లా అభివృద్ధి

- ◆రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజా కోనుగోలు చేస్తాం
- ◆రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ◆పంట నష్ట నమోదు మరో రెండు రోజులు పొడిగించాలని అధికారులకు ఆదేశించిన మంత్రి
- ◆ఈ క్రాప్ నమోదు అయిందో లేదో చూపిస్తా నువ్వు ఎంచుకున్న గ్రామానికి వస్తా
- ◆జగన్ రెడ్డికి సవాల్ విసిరిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ◆గత ఐదేళ్ల పాలనలో రైతులకుభీమా చెల్లించకుండా రైతులను మోసం చేశారు
- ◆డీఆర్సీ లో చర్చించిన అంశాలన్నీ పరిష్కరిస్తాం

శ్రీకాకుళం ఎల్లో సింగం

అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రజా ప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రులు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లా సమీక్ష మండలి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి చేయాలని ఉద్దేశంతో అనేది సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో ఇటీవల మొంథా తుపాను కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతు ప్రభుత్వం ఆదుకుంటుందని వెల్లడించారు. ఇప్పటికే అధికారులకు గ్రామాల్లోకి వెళ్లి పంట నష్ట వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించడం జరిగిందని వెల్లడించారు అదేవిధంగా రాష్ట్రంలో రైతు పండించిన ప్రతి ధాన్య గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని రైతు లెవ్వరు అధైర్యడవద్దని భరోసా ఇచ్చారు.కిడ్ని ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వైద్యులను ఆదేశించారు.మత్స్యకార తీరు ప్రాంతాల గ్రామాల్లో రహదారులు, అభివృద్ధి పనులకు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా కోవిడ్ సమయంలో వచ్చిన వైద్య పరికరాలు వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి కౌలు రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూతన పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తొలగించిన వితంతు పింఛన్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రంలో చెరుకు పంట ఉత్పత్తిని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామనిచెప్పారు.ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టి చెరుకు పంట చేయించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని




చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న %మీవీజు% పార్కుల్లో నూతనంగా సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగు చెప్పారు.

**వందశాతం ఈ క్రాప్ నమోదు అయ్యింది**

రాష్ట్రంలో వంద శాతం వందశాతం ఈ క్రాప్ నమోదు అయ్యింది మంత్రి వెల్లడించారు. నమోదు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తీసుకు వచ్చామని పేర్కొన్నారు. రైతులు ప్రయోజనం సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది చెప్పారు.

**ఈ క్రాప్ నమోదు అయిందో లేదో చూపిస్తా రండి జగన్ రెడ్డికి సవాల్ విసిరిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

రైతు పేరు చెప్పడానికి జగన్ అర్హుడు కాదని కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో రైతులు నరకం చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగు రైతు పక్షానే ఉంటుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎరువులు, విత్తనాలు సమయానికి రైతులకు అందచేశామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు భీమ కూడా చెల్లించకుండా మోసం చేశారని అన్నారు.ఈ క్రాఫ్ట్ పంట నమోదుపై జగన్మోహన్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని దమ్ముంటే గ్రామంలో కైనా రావాలని ఆ గ్రామంలో ఈ క్రాప్ నమోదు అయిందో లేదోచూపిస్తామని సవాల్ విసిరారు. వంద శాతం క్రాఫ్ నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,జిల్లా ఇన్చార్జి కొండపల్లి శ్రీనివాస్, శాసనసభ్యులు గౌతు శిరీష, గొండు శంకర్, మామిడి గోవిందరావు, ఎన్. ఈశ్వరరావు, బగ్గు రమణమూర్తి, కూన రవికుమార్, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, అధికారులు పాల్గొన్నారు.

# వేడుకగా సామూహిక వడిబియ్యం

## సుమారు 4 వేల మంది మహిళలకు సామూహిక వడిబియ్యం

ఎస్.కొత్తూరు ఎల్లో సింగం :

నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన సామూహిక వడిబియ్యం వేడుకగా జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల పుల్లయ్య స్వామి, నారాయణస్వామి, వీరస్వామి, కార్యనిర్వాహణాధికారి రామక్రిష్ణ ఆధ్వర్యంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్రనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో సంతానలేని మహిళలకు సామూహిక వడి బియ్యం కార్యక్రమము పండుగలా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి యేగాక ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు, వచ్చిన భక్తులందరూ శ్రీవల్లి సహిత సుబ్రహ్మణ్యం స్వామివార్లను దర్శించుకుని అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణ మంటపము నందు సంతాన లక్ష్మి పూజ నిర్వహించి సంతానము లేక హాజరైన సుమారు 4 వేలు మందికి చీర, సారెతో ఉచితంగా ఇవ్వబడిన బియ్యము పోసి సంతాన లక్ష్మి పూజ చేయించి వేదమంత్రములతో ఆశీర్వదించారు. అనంతరం హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి,





సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, ఎన్సిసి విద్యార్థులు, వివిధ సేవకులు, గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా గన్నవరం లో జిల్లా స్థాయి యోగాసన ఎంపికలు





గన్నవరం, ఎల్లో సింగం :

కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం నాడు గన్నవరం బాలిక ఉన్నత పాఠశాల లో జిల్లా స్థాయి అండర్ 14, 17యోగాసన బాల, బాలికల ఎంపికలు నిర్వహించారు. క్రీడా ప్రాధికార సంస్థయోగ శిక్షకురాలు శిరీష జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన బాల, భాలికలచే యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు కనక భూషణం, జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి జి. రాంబాబు, గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు నాగ మల్లేశ్వరావు, గీత, టాన్య గిరి, కే వి రామారావు, వెంకటేశ్వరావు, శ్రీదేవి, శాంతి, భాస్కర్, లక్ష్మి,

## శాసనసభకు రాకుండా జీతాలు తీసుకోవడం దొంగతనమే అవుతుంది : యార్లగడ్డ




గన్నవరం, ఎల్లో సింగం :

వైసీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా జీతాలు తీసుకోవడం అంటే దొంగతనం చేసినట్టుగా భావించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అభిప్రాయపడ్డారు. బుధవారం కాణిపాకం వరసిద్ధి వినాయకుడ్ని దర్శించుకున్న ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యేలు 11మందిలో జగన్మోహన్ రెడ్డి మినహా మిగిలిన పదిమంది ఎమ్మెల్యేలు ప్రతినెల జీతాలు తీసుకుంటున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకించిన నేపథ్యంలో జీతాలు తీసుకోవటాన్ని యార్లగడ్డ తప్పుపట్టారు. పనిచేయకుండా జీతాలు తీసుకోవడం ప్రపంచంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యేగా గెలిచినవారు అసెంబ్లీ వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సి ఉండగా అసెంబ్లీకి గైర్హాజరవుతూ జీతాలు తీసుకోవడం అంటే ప్రజలను మోసగించడమేనన్నారు. తుఫాను వెళ్ళిపోయిన 11 రోజుల తర్వాత జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లాలో రైతుల పరామర్శ పేరుతో బల ప్రదర్శన చేయటం ఆయనకే చెల్లిందన్నారు. రైతులను పరామర్శించిన ఆయన వారికి ఏ విధంగా సహాయం చేస్తారని సూటిగా ప్రశ్నించారు. తన సొంత నిధులతో రైతులని ఆదుకుంటారా అని నిలదీశారు. తుఫాన్ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రాణనష్టాన్ని నివారించడం తోపాటు ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించిందని పేర్కొన్నారు. తర్వాత ఇప్పుడు ఈయన తాపీగా భారీ జన సమీకరణతో పరామర్శ యాత్ర చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన బుద్ధిని మార్చుకొని శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీకి రావాలని సూచించారు. వైసీపీ హయంలో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ను వైసిపి నాయకులు తిట్టినట్లుగా అసెంబ్లీలో టిడిపి శాసనసభ్యులు వ్యవహరించరని హామీ ఇచ్చారు. చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్ళిన జోగి రమేష్ కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వగా అదే టిడిపి, జనసేన శాసనసభ్యులు చేసి ఉంటే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని యార్లగడ్డ తెలిపారు. కాణిపాకం ఆలయంలో భక్తులకు ఏర్పాట్లు బాగున్నాయాని కితాబిచ్చారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే జగన్ మెహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయం అంటే విమర్శలు చేయడం కాదు

## ప్రజా సమస్యలు పరిష్కరించడం

- ◆ మొంధా తుఫాను సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా దక్షతతో ఆస్థి, ప్రాణ నష్టాలను నివారించగలిగారు.
- ◆ ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రతి వారం ఒక్కో మండలంలో గ్రీవెన్స్ నిర్వహిస్తాను.
- ◆ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా వుంటాను.
- ◆గ్రీవెన్స్ తో పాటు ప్రతి వారం కార్యకర్తలతో సమావేశమవుతాను.
- ◆ చేనేత సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తెస్తాను.
- ◆ మంగళగిరి తరహాలో చేనేతలకు అండగా వుంటాను.
- ◆ గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదు.
- ◆ విమర్శల రాజకీయం చేసే వారికి కోవూరు ప్రజానీకం ఇప్పటికే ఒకసారి బుద్ధి చెప్పారు.
- ◆ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ సమస్య వున్నా ప్రజలు నేరుగా నన్ను సంప్రదించండి.
- ◆ గుమ్మళ్ళ దిబ్బలో తుఫాను సహాయం పంపిణి సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

కోవూరు
మొంధా తుఫాను సందర్భంగా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి నష్ట నివారణ చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనా దక్షతను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు కొనియాడారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్ల దిబ్బలో ఆమె మొంధా తుఫాను సందర్భంగా ప్రభుత్వం చేనేత కార్మికులకు అందచేసిన నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు గతంలో రోడ్లు, కనీసం వీధి లైట్లకు కూడా నోచుకోని గుమ్మళ్ళదిబ్బలో తాను ఎమ్మెల్యే అయ్యాక కొత్తగా దాదాపు 250 విద్యుత్ స్తంభాలు వేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని గత పాలకుల తప్పిదాలను సరిదిద్దుకుంటూ దశల వారీగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్టాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 75 లక్షలతో పాటూరు చేనేత క్లస్టర్ సాధించుకున్నామని మంగళగిరి తరహాలో కోవూరు ప్రాంత నేతన్నలు ఆదుకుంటానని హామీ యిచ్చారు. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పై ప్రభుత్వం జీవో విడుదల చేసి ఉందని దానికి సంబంధించిన విధి విధానాల రూపకల్పనలో జరుగుతున్న జాప్యాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తెస్తానన్నారు. చేనేత కార్మికుల సమస్యలపై తాను రాష్ట జౌళిశాఖ కమీషనర్ రేఖారాణి గారితో చర్చించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

రాజకీయమంటే విమర్శలు కాదని ప్రజల బాగోగులు చూస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే తనకు తెలిసిన రాజకీయమన్నారు. విమర్శల రాజకీయం చేసే వారికి కోవూరు ప్రజానీకం ఇప్పటికే ఒకసారి బుద్ధి చెప్పారన్నారు. చేసేదే చెప్పడం, చెప్పింది చేయడమే తమ నాయకుడు చంద్రబాబు గారి వద్ద నుంచి నేర్చుకున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ సమస్య వున్నా నేరుగా తనను సంప్రదించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రజలకు సూచించారు. పార్టీ ఆదేశానుసారం ప్రతి వారం ఒక్కో మండలంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక రోజు వందల కొద్దీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రతి రోజు గ్రీవెన్స్ డేని తలపించేలా ప్రజలతో వందల కొద్దీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రతి రోజు గ్రీవెన్స్ డేని తలపించేలా ప్రజలతో మమేకమయ్యానన్నారు.





అలాగే ప్రతి వారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల బాగోగులు తీసుకుంటానన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అండగా వుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు హామీ యిచ్చారు. అధికారులు, నాయకులు పరస్పరం సహకరించుకుంటూ తుఫాను సహాయక చర్యలు చేపట్టడాన్ని ఆమె ప్రశంసించారు. వరద బాధితులను ఆదుకోవడంలో టిడిపి, బిజెపి మరియు జనసేన నాయకులు చూపిన చొరవను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, హ్యాండ్లూమ్ డిడి, బాలసుబ్రమణ్యం, ఎడి వరప్రసాద్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడా ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, టిడిపి నాయకులు పిచ్చిక మధు, వెంకటేశ్వర్లు, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ యాకసిరి రమణమ్మలతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు మరియు బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

---

# విద్యార్ధుల్లో ప్రతిభను వెలికితీయండి....

## రాష్ట్ర గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ రౌతు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీయడానికి పలు రకాల పోటీలు దోహదపడతాయని రాష్ట్ర గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు అన్నారు. మంగళవారం జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు పోల సత్యంనాయుడు ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కళాశాలలో మంగళవారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలను నిర్వహించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రౌతు రామమూర్తి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు వారిలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని వృద్ధి చేసిందకు టాలెంట్ టెస్ట్ లు దోహదడతాయన్నారు. ఈ పరీక్షల్లో 25 బృందాల నుంచి 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో నాలుగు బృందాలను జిల్లాస్థాయి విజేతగా నిలిచారు. పిరిడి జడ్పీ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, బొబ్బిలి ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల, అభ్యుదయ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. వారందరికీ కళింగ వైశ్య అధ్యక్షుడు జంబల శ్రీనివాసరావు సౌజన్యంతో బహుమతులు, ప్రశాంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా గౌరవ అధ్యక్షుడు, ఇంజనీరింగ్ అధికారి శివానంద్, శంబంగి శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రెడ్డి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు..






# రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు కోమటిపల్లి విద్యార్ధులు ఎంపిక



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలో భాగం గా బుధవారం స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ జో గెంపేటలో జరిగిన అండర్ 19, చదరంగం విభాగంలో జిల్లా మొదటి, నాల్గవ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు కోమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్ ఇమ్రాన్ (9వ తరగతి ), చోడి సంధ్య (8వ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శంబంగి రామమోహనరా వు తెలిపారు. సదరు విద్యార్థులు ఎంపిక పట్ల పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ ప ర్సన్ వెలమల చిన్న , ప్రధానోపాధ్యాయు లు,ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశా రు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యా యురాలు ఎం. రాజేశ్వరి ని అభిన దించా రు. ఈ సందర్భంగా పాఠశాలయ యాజ మాన్య కమిటీ చైర్మన్ చిన్న మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9 తేదీలలో జరుగు రాష్ట్రస్థా యి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబ రిచి చదరంగంలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు...

# విజయవాడ కనకదుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ కార్తీక పౌర్ణమి సందర్భంగా దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు

◆ స్వామి వారి ఎదుట కార్తిక దీపం వెలిగించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ ఆశీర్వచనాలు,తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు

అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. టిడిపి నాయకులు, సన్నిహితులతో కలిసి ఆయన నేడు ఆలయానికి వెళ్లారు. అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్తీక పౌర్ణమి సందర్భంగా దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ స్వామివారిని దర్శనం చేసుకుని కార్తీక దీపం వెలిగించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని,స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనించాలని ఆకాంక్షించారు. దుర్గా మల్లేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.





## యలవర్తి వెంకటేశ్వరరావు కుమారిని వివాహ రిసెప్షన్‌కు హాజరైన విక్కుర్తి

గుంటూరు ఎల్లో సింగం న్యూస్

అవనిగడ్డ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన యలవర్తి వెంకటేశ్వరరావు, నాగ రాజలక్ష్మీ దంపతుల కుమారుడు దేవ సాయి శశాంక్ వివాహ రిసెప్షన్ కు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు హాజరయ్యారు.యలవర్తి వెంకటేశ్వరరావు, యలవర్తి నాగ రాజలక్ష్మీ దంపతుల కుమారుడు దేవ సాయి శశాంక్ కు అలాగే గుంటూరు జిల్లాలో గల వట్టి చెరుకూరు మండలంలోని ముట్లూరు వాస్తవ్యులు వట్టికూటి వెంకటేశ్వరరావు, అరుణ దంపతుల కుమార్తె నాగమణి లకు నవంబర్ రెండవ తేదీ ఆదివారం రాత్రి గుంటూరు జిల్లాలోని పొన్నూరులో చీరాల రోడ్డులో గల పరంధయ్య కన్వెన్షన్ లో వివాహం ఘనంగా జరిగింది.కాగా ఐదవ తేదీ బుధవారం కొత్తపేటలోని యలవర్తి వెంకటేశ్వరరావు స్వగృహంలో నూతన దంపతులచే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం కోడూరు రోడ్డులో గల ASR కళ్యాణ మండపంలో మధ్యాహ్నం నుంచి వివాహ రిసెప్షన్ ను ఏర్పాటు చేశారు.



విక్కుర్తి శ్రీనివాస్ రిసెప్షన్ లో పాల్గొని, నూతన దంపతులు దేవ సాయి శశాంక్, నాగమణి దంపతులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, రేపల్లె ఈశ్వరరావు, బర్మా శ్రీనివాసరావు,రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి,లతో పాటు నూతన వధూవరుల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు నిరోధానికి అప్ హెూల్డ్ ఎన్జీవో ప్రచార రథం ప్రారంభోత్సవము




పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

దేవ్ ఉదాని ఏకాదశి తో వివాహ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బాల్యవివాహాలపై నిఘా ఉంచి నియంత్రించాలని పలు సంస్థలు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాయి. అప్ హెూల్డ్ సంస్థ, పార్వతీ లైన్స్ ట్రస్ట్, ప్రజా సంకల్ప వేదిక, జిల్లా యంత్రాంగం నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమ ప్రారంభోత్సవం లో బాల్యవివాహాలపై కఠిన నిఘా, అప్రమత్తత కోరింది. బాల్యవివాహాలను ముందస్తు పర్యవేక్షణ అవసరమని సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నవారు పోలీస్ హెల్ప్ లైన్ 112, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా స్థానిక పోలీస్ స్టేషన్లకు నివేదించాలని కోరారు. అంగన్వాడి ఆశా కార్యకర్తలు గ్రామ ప్రెసిడెంట్లు పోలీసులు అత్యంత జాగ్రత్తతో ఉండాలని పాఠశాలల్లో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు 2024 తీర్పు ప్రకారం బాల్యవివాహాల నిర్మూలనకు జిల్లాలు అప్రమత్తంగా ఉండాలి. 2030 నాటికి బాల్యవివాహాలను పూర్తిగా అంతం చేయాలనే జాతీయ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని అప్ ఓల్డ్ ఎన్జీవో డైరెక్టర్ ఫిలిప్తి తిమోతి అన్నారు.అప్ ఓల్డ్ ఎన్జీవో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామిగా ముక్తభారత్ ప్రచారంతో బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేస్తుందని, బీజేపీ జిల్లా బాల్యవివాహాలను పూర్తిగా అంతం చేయాలనే జాతీయ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని అప్ ఓల్డ్ ఎన్జీవో డైరెక్టర్ ఫిలిప్తి తిమోతి అన్నారు.అప్ ఓల్డ్ ఎన్జీవో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామిగా ముక్తభారత్ ప్రచారంతో బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేస్తుందని, బీజేపీ జిల్లా నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, లయన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ చింతల చలపతి రావు అప్ హెూల్డ్ జిల్లా సమన్వయకర్త బి సత్యనారాయణ పేర్కొన్నారు. రక్షణ నివారణ ప్రాసిక్యూషన్ (3పీ) నాతో అవగాహన ప్రచారాలు నాయకుల సహకారం చట్ట అమలతో పనిచేస్తుందన్నారు. దీనిలో భాగంగా పంచాయితీ పరిధిలో గ్రామ సర్పంచులు అంగన్వాడీ కార్యకర్తలు వివాహాలను పర్యవేక్షించాలని కోరారు. పాఠశాల డ్రాప్ అవుట్ ల పై అధికారులు నిఘా ఉంచాలని కోరారు. మత నాయకులు ఇతర వర్గాల వారంతా బాల్య వివాహాలకు సహకరించరాదని విజ్ఞప్తి చేశారు. పి.సి.ఎం.ఏ.2006 చట్టం ప్రకారం బాల్యవివాహాలకు సహకరించిన వారికి ప్రోత్సహించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష రూపాయలు ఒక లక్ష జరిమానా విధించబడుతుందన్నారు. పాఠశాల డ్రాప్ అవుట్ ల పై అధికారులు నిఘా ఉంచాలని కోరారు. మత నాయకులు ఇతర వర్గాల వారంతా బాల్య వివాహాలకు సహకరించరాదని విజ్ఞప్తి చేశారు. పి.సి.ఎం.ఏ.2006 చట్టం ప్రకారం బాల్యవివాహాలకు సహకరించిన వారికి ప్రోత్సహించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష రూపాయలు ఒక లక్ష జరిమానా విధించబడుతుందన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, లయన్స్ ప్రెసిడెంట్ ఎస్.వి.డి కాలేజ్ ప్రిన్సిపల్ అయిన సి.హెచ్ చలపతిరావు, లైన్స్ సెక్రెటరీ బి.వి నాయుడు, ట్రెజరర్, లైన్స్ ట్రస్ట్ సభ్యులు, ప్రజా సంకల్ప వేదిక సభ్యులు శ్రీహరి హాజరయ్యారు.

## యువజన ఉత్సవాల్లో రాణించిన విద్యార్థునులను అభినందించిన ఎం. మాణిక్యమ్మ

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం లో యువజన సర్వీసుల శాఖ మరియు సెట్విజ్ వారి ఆధ్వర్యంలో పార్వతీపురం జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో మన్యం జిల్లాలోని గరుగుబిల్లి మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థునులు 7 అంశాలకు గాను జానపద నృత్యం జానపద గీతాలు,కవిత్వం, స్టోరీ రైటింగ్ ,సైన్స్ అండ్ టెక్నాలజీ పలు ప్రదర్శనలలో పాల్గొనగా అందులో నాలుగు అంశాలకు చెందిన జానపద గీతాలు, కవిత్వం, స్టోరీ రైటింగ్, జానపద నృత్యాలకు బహుమతులు గెలుచుకున్నారు అని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. రజని కుమారి తెలియజేసారు ఈ బహుమతులను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల. విజయచంద్ర, జిల్లా కలెక్టర్. యన్. ప్రభాకర రెడ్డి,, జిల్లా జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి మరియు జిల్లా రెవెన్యూ అధికారి హేమలత చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన యువజన ఉత్సవాల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్న గరుగుబిల్లి సాంఘిక



సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులను జిల్లా అధికారులతో పాటు ఉమ్మడి జిల్లాల జిల్లా సమన్వయకర్త ఎం.మాణిక్యమ్మ. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రజనీకుమారి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మమ్మ తో పాటు కళాశాల బోధనా సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## 92.2 కోట్లతో కుప్పం మునిసిపాలిటీ డ్రైనేజీ కాలువ భూమి పూజ

కుప్పం నవంబర్ 5(ఎల్లోసింగం)

రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం ముద్దుబిడ్డ మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మునిసిపాలిటీ అభివృద్ధికి రూ. 92.2 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది. అందులో 25 వార్డుల నందు డ్రైనేజీ నిర్మాణము కొరకు 19.50 కోట్లు నిధులు కేటాయించటం జరిగినది. బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో %ూవీఖ ఖణూ% చేర్మెన్ సురేష్ బాబు ,రెస్కో చేర్మెన్ ప్రతాప్ ,మున్సిపాలిటీ ఛైర్మెన్ సెల్వరాజ్ ,కడ సభ్యులు రాజకుమార్ ,మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ మరియు మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు క్లస్టర్ ఇంఛార్జీలు %�డ% యూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశంపార్టీ, జనసేన, బీజేపీ, ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది







# కార్తీక పౌర్ణమి విశిష్టత..!!

ఎల్లో సింగం బ్యూరో ప్రతినిధి:–
కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి హిందువులకు పరమ పవిత్రమైన రోజు.
ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం.
ఈ పర్వదినాన్ని "త్రిపురి పూర్ణిమ"
"దేవ దీపావళి" అని కూడా అంటారు.
మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించినరోజే కార్తీక పౌర్ణమి.
ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు.
వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి.
కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు.
ఈరోజున దీపం వెలిగిస్తే తెలిసీ తెలీక మనం చేసిన పాపాలన్నీ హరించుకుపోతాయి.
కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు.
ఈ విశిష్ట దినాన సత్యన్నారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం.
రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు.
రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు.
కొందరు దీపాలను అరటిదొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వదులుతారు.
ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు.
ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవునిముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు.
కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే.
సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది.
కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి.
పౌర్ణమినాడు చేసే దీపారాధన చాలా విశిష్టమైంది,
సాధారణంగా కృత్తిక నక్షత్రం కార్తీక పౌర్ణమి కలసి వస్తుంటాయి. ఈనక్షత్రంలో దీపారాధన చేయడం శ్రేష్ఠం. ఈ నక్షత్రంలో చేసే దీపారాధనకు కృత్తిక దీపం అనే పేరుకూడా ఉంది.
కార్తీక పౌర్ణమి విశిష్టత, ఏం చేస్తే ఎలాంటి ఫలితాలు పొందవచ్చో తెలుసుకుందాం...
కార్తీకపౌర్ణమి రోజు దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలియక చేసిన పాపాలన్నీతొలగిపోతాయి.
ముఖ్యంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారుజామున సముద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం.
నదిలో స్నానం చేసే అవకాశం లేనివారు ఉదయాన్నే లేచి స్నానం చేసి ఆలయానికి వెళ్లి దీపం వెలిగించి, పూజలు నిర్వహించాలి...

**ఉసిరిదీపం.**
పౌర్ణమినాడు ఉదయాన్నే లేచి తలస్నానం చేసి గుడికి వెళ్లి దేవుని దర్శించిన అనంతరం, సాయంత్రం శుచిగా ఉసిరికాయతో దీపాలు వెలిగించాలి.
బియ్యపిండితో ప్రమిదలు చేసి ఆవు నెయ్యితో దీపాన్ని వెలిగించాలి.
అనంతరం బ్రాహ్మణులకు దానం ఇవ్వాలి.
దీపారాధనకు ఆవు నెయ్యి దొరకకపోతే నువ్వుల నూనె కూడా వాడవచ్చు.

**365వత్తుల దీపం:**
కార్తీక పౌర్ణమిన రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో దీపాన్ని వెలిగించాలి.
రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి. కార్తీక పౌర్ణమి రోజు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే.
సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది.

**శివుడి దర్శనం.**
పౌర్ణమి రోజు శివాలయంలో పెట్టే ఆకాశదీపాన్ని దర్శించుకుంటే.. సాక్షాత్తు ఆ పరమశివుడినే దర్శించుకున్న ఫలితం లభిస్తుంది.
కార్తీక పౌర్ణమి రోజు విష్ణువు మత్స్యఅవతారంలో దర్శనమిస్తాడు.

**పాయసం నైవేద్యం.**
కార్తీక పౌర్ణమి రోజు శివుడికి రాత్రి పాయసం నైవేద్యంగా సమర్పించాలి.
కార్తీక పౌర్ణమి రోజు నాలుగు వైపులు ఉండే దీపాన్ని వెలిగించాలి.
ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర వైపులుగా ఉండే ఈ దీపాన్ని ఆంజనేయుడి విగ్రహం ముందు వెలిగిస్తే మంచిది... హనుమంతుడి అనుగ్రహం కలుగుతుంది.

కార్తికేయుడికి..
కార్తీక మాసం కార్తికేయుడికి ప్రత్యేకమైనది.
అలాగే తులసి మాత పుట్టినరోజు కూడా.
అలాగే తులసి వివాహం లేదా తులసి పూజ చేయడానికి ఇది ఆఖరి రోజు.

**మహామృత్యుంజయ మంత్రం:**
కార్తీక పౌర్ణమి రోజు మహా మృత్యుంజయ మంత్రం జపించాలి.
"ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుక మివ బంధనాన్ మృత్యోర్ముక్షీయ మామృతాత్"
అనే ఈ మంత్రాన్ని 108సార్లు జపించాలి.

**సాయంకాల దీపం:**
కార్తీక పౌర్ణమి రోజు సాయంత్రం ఇంట్లో దీపాలు వెలిగిస్తే చాలా మంచిది.
ముఖ్యంగా ఇంటి ముందు, తులసికోట దగ్గర దీపాలు వెలిగిస్తే సర్వపాపాలు తొలగి శుభం కలుగుతుంది.
దీపం వెలిగించే అవకాశం లేనివాళ్లు శివాలయంలో ఆవు నెయ్యి సమర్పించినా, మంచి ఫలితం కలుగుతుంది.

**అశ్వమేధ యాగం ఫలితం:**
ఈ కార్తీక పౌర్ణమి రోజు స్నానం చేసి దీపం వెలిగించడం వల్ల అశ్వమేధ యాగం చేసినంత ఫలితం దక్కుతుంది. ఇలా ఇవాళ దీపం వెలిగించడం వల్ల అన్ని కోరికలు తీరుతాయి.
కార్తీక పౌర్ణమినాడు నమక, చమక, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం చేస్తే శివుడు ప్రసన్నుడౌతాడని పురాణాలు చెబుతున్నాయి.
కార్తీకపౌర్ణమి రోజు తులసికోటలో తులసి మొక్కతోపాటు ఉసిరికొమ్మ(కాయలతో) పెట్టి తులసి చెట్టుపక్కన రాధాకృష్ణుని విగ్రహాన్ని వుంచి పూజిస్తే యువతులు కోరుకున్న వ్యక్తి భర్తగా వస్తాడని ప్రతీతి.
ఈ కార్తీకపౌర్ణమి రోజున ఉసిరిక దానం చేయడం వల్ల దారిద్ర్యం తొలగిపోతుంది.
ఈ రోజు లలితాదేవిని సహస్రనామాలతో పూజిస్తే ఆ దేవి మనకు సకల ఐశ్వర్యాలు కలిగిస్తుంది.
ఈ కార్తీకపౌర్ణమి రోజున దీపారాధన చేయడంవల్ల శివుని అనుగ్రహం కలుగుతుందని,
ఆరిపోయిన దీపాన్ని వెలిగించినా పుణ్యం కలుగుతుందని పూర్వీకులు చెబుతుంటారు.

**పఠించవలసిన శ్లోకం:**
"కీటాః పతంగాః మశకాశ్చ వృక్షాః
జలే స్థలే యే నివసంతి జీవాః!
దృష్ట్వా ప్రదీపం నచ జన్మ భాగినః
భవంతి త్వం శ్వపచాహి విప్రాః!!"
చదువుతూ...
దీపం వెలిగించి దీప శిఖలో దామోదరుణ్ణి కానీ, త్రయంబకుడిని కానీ ఆవాహన చేసి పసుపో, కుంకుమో, అక్షతలో వేయాలి.
అది కార్తీక దీపం దానికి నమస్కారం చేయాలి.
ఆరోజు దీపం చాలా గొప్పది.
ఆ దీపపు వెలుతురు మనమీద పడినా చాలు.
ఈ పవిత్ర దినాన విష్ణువాలయంలో స్థంబదీపం పెట్టిన వారు శ్రీమహావిష్ణువుకి ప్రీతివంతులవుతారు.
ఈ దీపాన్ని చూసినవారి పాపాలు పటాపంచలవుతాయని విశ్వసిస్తారు.
స్థంబ దీపం పెట్టిన వారి పితృదేవతలకు నరక విముక్తి కలగదంటారు..

## ప్రపంచ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం 2025

విజయవాడ,ఎల్లో సింగం
సామాజిక మార్పు, న్యాయం, స్థిరమైన అభివృద్ధి సాధనలో కృషి చేస్తున్న ఆవిష్కర్తల కృషిని గుర్తించేందుకు నవంబర్ 8న జరుపుకునే "గ్లోబల్ సోషల్ ఇన్నోవేషన్ డే 2025" (అంతర్జాతీయ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం) దేశవ్యాప్తంగా జరుపుకోనున్నట్లు ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త ఎలమందల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ గాంధీనగర్‌లోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో హెల్ప్ సంస్థ మరియు క్యాటలిస్ట్ నౌ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక ఆవిష్కరణల ప్రాధాన్యాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పు, నీటి వనరులు, విద్య, సామాజిక న్యాయం వంటి రంగాల్లో మార్పు తీసుకొస్తున్న నాయకులను గుర్తించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్యాటలిస్ట్ 2030 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి రామమోహన్ నిమ్మరాజు మాట్లాడుతూ, "క్యాటలిస్ట్ 2030" ప్రపంచవ్యాప్తంగా స్థానిక సమస్యలకు పరిష్కారాలు అందిస్తున్న ఆవిష్కర్తల సమూహామని పేర్కొన్నారు. ప్రజా కేంద్రిత పరిష్కారాల ద్వారా సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (%ాణ+ం%) సాధనలో భాగస్వామ్యం కావడమే తమ లక్ష్యమని వివరించారు. విముక్తి రాష్ట్ర నాయకురాలు లక్ష్మీ మాట్లాడుతూ, సమాజంలో మార్పు తీసుకొస్తున్న వారిని గుర్తించి సోషల్ మీడియాలో వారి కథలను పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రముఖ



వ్యాపారవేత్త శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ, స్థానిక వ్యాపారులు, కార్యకర్తలు సమాజ సమస్యల పరిష్కారంలో ముందుకు వస్తే వారు బాధ్యతాయుత పౌరులుగా మారుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీ పవన్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ వి. భాస్కరరావు, అలాగే విజయవాడ నగరంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీ.ఎం.చేతులమీదగా అవార్డు అందుకున్న తాహసీల్దార్ కి టీ.డీ.పీ.నాయకుల ఘన సన్మానం



ముదినేపలి::ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::
సీ.ఎం.చేతులమీదగా అవార్డు అందుకున్న తాహసీల్దార్ కి టీ.డీ.పీ.నాయకుల ఘన సన్మానం ముదినేపల్లి తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి ఆదేశాలతో టీ.డీ.పీ. మండల ప్రధాన కార్యదర్శి బొంగు రవి అధ్యక్షతన పెద్దపాలపర్రు గ్రామ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ముదినేపల్లి మండలంలో మొంథా తుఫాన్ సహాయక చర్యలలో ఉత్తమ ప్రతిభ కనపరచి అవార్డును తీసుకొన్నందుకు, ముదినేపల్లి మండల తాహసీల్దారు ఎస్.లతీఫ్ ఫాషా ని,పూల దండలతోనూ, దుస్సాలువాలతోనూ,ఘనంగా సన్మానం చేశారు తాహసీల్దార్ లతీఫ్ ఫాషా మాట్లాడుతూ మండలంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా, అన్ని శాఖల అధికారులు,ప్రజలు, రాజకీయ నాయకుల సహాయ, సహకారంతో మొంథా తుఫాన్ ప్రత్యేక శ్రద్ధ వహించి సహాయక చర్యలలో భాగస్వామ్యులయ్యారని, ముదినేపల్లి మండలం తహసీల్దారుగా నాకు అవార్డుకి ఎంపికచేసినందుకు, సీ.ఎం.చేతుల మీదుగా అవార్డు తీసుకోవటం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోగన్నమనేని శివ,పుట్టి లక్ష్మణ స్వామీ,తోట ఆంజనేయులు,వల్లపోతు శ్రీనివాసరావు,మాదపాటి హేమంత్,జనసేన నాయకులు వేములపల్లి రాజేష్,సోమా ఈశ్వర సత్యన్నారాయణ,జొన్నలగడ్డ వీరాస్వామీ,వెలగలేటి రవి,కొర్రపాటి ప్రవీణ్,బోలెం భాస్కర్,బూర్ల సుబ్రహ్మణ్యం,బూసనబోయిన వెంకటేష్,టీ.డీ.పీ.జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని తాహసీల్దార్ లతీఫ్ ఫాషాకి శుభాకాంక్షలు తెలియ చేశారు

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా దయాకర్ పుట్టినరోజు వేడుకలు

నంద్యాల, జిల్లా%శి%5 నవంబర్,, (ఎల్లో సింగం ప్రతినిధి )
నంద్యాల... మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి గత 15 సంవత్సరాలుగా మెడికల్ పరంగా సేవలు అందిస్తున్న దయాకర్ పుట్టినరోజు వేడుకలు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి దయాకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# శశి కాంత్ ఆధ్వర్యంలో

# గుడిపాలలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**-కూటమి ఐక్యతను చాటి చెప్పిన జనసేన పార్టీ**

**-ఐక్యంగా పని చేద్దామని పిలుపునిచ్చిన జనసైనికులు**

**-ప్రజాసేవే మా పరమావధి అని ఉద్ఘాటించిన కూటమి ప్రజా ప్రతినిధులు**

చిత్తూరు, గుడిపాల (ఎల్లో సింగం)
ఉన్నత ఆశయంతో.జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు, మంత్రి నాదెండ్ల మనోహర సూచనల మేరకు బుధవారం చిత్తూరు నియోజకవర్గం గుడిపాలలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని. ఆ పార్టీ సీనియర్ నేత పగడాల శశికాంత్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో నిర్వహించారు.
జనసేన పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ప్రభుత్వ విప్, కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు
అంతకు ముందు కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులు, కూటమి కుటుంబ సభ్యులకు చిత్తూరు జనసేన పార్టీ తరపున చిత్తూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు పగడాల శశికాంత్, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ శ్రేణులు తామశెట్టి నాగేంద్ర, దేవర మనోహర్, కిరణ్ రాయల్, పున్నా యుగంధర్, కవిత,శుభాషిణి, రమాదేవి, కీర్తన.. తదితరులు సాదర స్వాగతం పలికారు.
అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు గుడిపాలలో జనసేన పార్టీ పతాకాన్ని చేతబూని భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రేణుల నినాదాలతో గుడిపాల దద్దరిల్లింది. దీంతో కూటమి ఐక్యతను మరోసారి చాటి చెప్పింది జనసేన పార్టీ
ఈ సందర్భంగా నిర్వహించిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం సభలో చిత్తూరు ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ప్రభుత్వ విప్, కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినట్లు మరో పదిహేను సంవత్సరాలు బిజేపి, టిడిపి,జనసేన పార్టీలు సమైక్యంగా పనిచేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో పయని స్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా సీనియర్ జనసేన పార్టీ నేత పగడాల శశికాంత్ లాంటి చిత్తశుద్ధి కలిగిన కార్యకర్త పార్టీకి చాలా అవసరం ఆయన్ను ఈ సందర్భంగా అభినం దించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ దేశం ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సంయుక్త నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు దూసుకెళుతోందని వారు తెలియజేశారు. కూటమిలో నాయకులు, కార్యకర్తలు పార్టీలిచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.పార్టీల బలోపేతానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. పార్టీ కోసం అంకిత భావంతో పని చేసిన ప్రతి కార్యకర్తను బిజేపి, టిడిపి, జనసేన పార్టీల అధిష్టానాలు గుర్తు పెట్టుకొని తగిన విధంగా గౌరవిస్తాయని తెలిపారు. ప్రజాసేవే, పరమావిధిగా.ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం పై పనికట్టుకుని బురదజల్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నా.వైకాపా కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు .
ఈ కార్యక్రమంలో తిరుపతి జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ దినేష్, జనసేన పార్టీ నేతలు శ్రీనివాసులు, భాను, రాజారెడ్డి,పుష్పావతి, చిన్న శ్రీ వేలు, మల్లెల శివ , సుమన్, జి.కే.రాయల్, హేమాద్రి నాయిడు, హేమంత్ చెక్కరాల, బాబు యాదవ్,ఆది కేశవులు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 7వ తేదీన జరిగే

## సోషలిజం మానవవికాసం సదస్సు కరపత్రం ఆవిష్కరించిన సిపిఎం నేతలు

తిరుపతి (ఎల్లో సింగం)
1917 లో రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవస్ఫూర్తితో నవంబర్7 తేదీ ఉదయం పది గంటలకు యశోద నగర్ లోని వేమనజ్ఞాన కేంద్రంలో సోషలిజం మానవ వికాసం అనే అంశంపై నిర్వహించే సదస్సు కరపత్రాన్ని నేడు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో కరపత్రాన్ని సిపిఎం నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ సదస్సుకు సి. పి.ఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.రష్యాలో లెనిన్ నాయకత్వంలో ఒక మనిషి మరొక మనిషిని, ఒక జాతి, మరొక జాతిని దోచుకునే దుర్మార్గాన్ని వ్యవస్థను కూలదోసి శ్రామిక రాజ్యం ఏర్పాటు అయిందని తెలిపారు. దోపిడీ వ్యవస్థను నిర్మూలించి సోషలిస్టు వ్యవస్థను ప్రపంచానికి ఎర్రజెండా రాజ్యం పరిచయం చేసిందన్నారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి, పేదరిక లేని సమాజం, సామాజిక న్యాయం జరగాలంటే పెట్టుబడిదారి వ్యవస్థను రూపుమాపాలన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడైనా కూలిపోక తప్పదని, అది చరిత్ర సత్యమని పేర్కొన్నారు. అమెరికాలో సామ్రాజ్యవాదం ట్రంప్ విధానాలుకు వ్యతిరేకంగా న్యూయార్క్ లో



మేయర్ గ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి గెలిచారని తెలిపారు. సోషలిస్టు భావాలు గల వ్యక్తి మేయర్ గా గెలవడం వామపక్ష ఉద్యమాలకు బలోపేతానికి ప్రేరణ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి సుబ్రమణ్యం, ఎస్.జై చంద్ర, జి బాలసుబ్రమణ్యం,ఎం మాధవ్, ఎం. నరేంద్ర, పి సాయి లక్ష్మి,ఆర్ లక్ష్మి, పి. బుజ్జి, పద్మ, కే.ఆర్. సుబ్రహ్మణ్యం, సుజాతమ్మ,దేవానంద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు వందవాస నాగరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకోసమే ప్రత్యేక శిబిరాల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్






నందలూరు ( ఎల్లో సింగం ప్రతినిధి)
రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకోసమే జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్లలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జిల్లాలోని నందలూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కోసం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరగగా.ఇందులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో మూడు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.జిల్లాలో ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్ కు అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ.జిల్లా వ్యాప్తంగా రాజంపేట,మదనపల్లి, రాయచోటి మూడు డివిజన్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రజలు సమర్పించిన ఫిర్యాదులు ఏ స్థితిలో ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై స్పష్టత సాధించడం మరియు ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా వినడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,జిల్లా కలెక్టర్ స్వయంగా ఈ కార్యక్రమంపై దృష్టి సారించి, ప్రతి శాఖ విభాగాధికారికి ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, ఖచ్చితత్వం,మరియు పారదర్శకతను పాటించే విధంగా చూడాలని సూచించారు.

# లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం

**టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం : ప్రస్తుత కాలంలో ఇన్సూరెన్స్ అనేది ప్రతీ ఒక్కరికి అవసరమేనని, ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా భవిష్యత్తులో జరిగే పరిణామాల వల్ల కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగుతుందని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఝాన్సీరాణి ఫైనాన్సియల్ సర్వీసెస్ సీఈవో, టాటా ఏఐఏ సీనియర్ బిజినెస్ అసోసియేట్ పి. కమలారాణి ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ నందు ఏర్పాటు చేసిన టాటా ఏఐఏ కార్యాలయాన్ని బుధవారం ముఖ్య అతిధగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో టాటా కంపెనీ ప్రతీ ఒక్కరి నమ్మకాన్ని కలిగి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు జీవిత భీమా చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇన్సూరెన్స్ రంగానికి మంచి భవిష్యత్తు ఉందని, నిరుద్యోగ యువత కూడా ఇన్సూరెన్స్ రంగంలో చేరి అభివద్ధి చెందవచ్చునన్నారు. భీమా అనేది జీవితానికి భీమా కల్పిస్తుందన్నారు. ఇటీవల వివిధ కారణాలతో మరణించి, టాటా కంపెనీలో ఇన్సూరెన్స్ చేయించిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం చెల్లించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన డబ్బుల వల్ల ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. కుటుంబంలో ఇంటి పెద్దదిక్కుతోపాటు ఇతరులకు కూడా అవకాశం ఉన్న మేరకు ఇన్సూరెన్స్ చేయించుకోవడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా, టాటా ఏఐఏ సీనియర్ పార్టనర్స్ ఎస్. ముకుందరావు, పి. రాంగోపి, కొత్తగూడెం బ్రాంచి మేనేజర్ జక్కుల సతీష్, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ వెంకటేష్ రాహుల్, లీడర్స్ నాగచందర్, గాయత్రి, దేవ్‌సింగ్, అడ్వైజర్స్ సామ్రాజ్యం, దేవరాజ్, పి.ప్రసాద్, రామారావు, కిరణ్, సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి, కొచ్చర్ల రాకేష్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

**పర్యావరణాన్ని కాపాడండి : నైనిక రజువా.**

మనిషికి ఇన్సూరెన్స్‌తోపాటు ప్రాణవాయువు కూడా చాలా అవసరమని ప్రకతి ప్రేమికురాలు, హరితదీక్షాపరురాలు నైనిక రజువా అన్నారు. టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన వారికి మొక్కలను పంచి పెట్టారు.

# చిట్వేల్‌లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**-కోటి 65 లక్షల వ్యయంతో ఆధునిక ఆసుపత్రి భవనం అందుబాటులోకి**

**-మెరుగైన వైద్య సేవలకు హామీ ఇచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యే, టీడీపీ నేతలు**





**చిట్వేల్, నవంబర్ 5 ఎల్లో సింగం ప్రతినిధి**

చిట్వేల్ మండల ప్రజల దశాబ్దాల కల సాకారమైంది. శిథిలావస్థకు చేరిన పాత భవనం స్థానంలో కోటి 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేడు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , మరియు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు.

**-గత సమస్యలకు పరిష్కారం:**

గతంలో పాత ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, చిట్వేలు మండల ప్రజలు వైద్య సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ నూతన భవనంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వారికి మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చింది.

**-నాయకుల హామీలు, కీలక ప్రసంగాలుముక్కా రూపానంద రెడ్డి గారి ప్రసంగం:**

ఈ సందర్భంగా టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, "చిట్వేలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో అన్ని అవసరమైన వసతులను ఈ ఆసుపత్రిలో ఏర్పాటు చేశాం. ఇంకా మరిన్ని సదుపాయాలను కల్పించే దిశగా కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. వైద్యుల ద్వారా అందిన అదనపు సదుపాయాల డిమాండ్లను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లగా, వాటిని కూడా మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. "చిట్వేలుకు నా మనసులో ప్రత్యేకమైన స్థానం ఉంది. అందుకే గతంలో రద్దయిన కోడూరు-చిట్వేల్ రోడ్డును కూడా మళ్లీ మంజూరు చేయించుకొని, త్వరలో పనులు ప్రారంభించనున్నాము" అని కీలక ప్రకటన చేశారు.

**-అరవ శ్రీధర్ గారి ప్రసంగం:**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశం. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ చిట్వేలు ఆరోగ్య కేంద్రం ప్రారంభం ద్వారా మండల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి" అని అన్నారు.

**-కలెక్టర్ నిశాంత్ కుమార్ గారి భరోసా:**

కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇతర నాయకులు మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని అవసరాలను నిరంతరం పర్యవేక్షిస్తామని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఎదురైనా అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. ప్రజలు ఈ కొత్త సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, మరియు చిట్వేల్ మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్,,



**నంద్యాల జిల్లా, నవంబర్, 5,(ఎల్లో సింగం ప్రతినిధి )**

పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 30 మంది లబ్ధిదారులకు 23 లక్షల 19 వేల 943 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 30 మంది లబ్ధిదారులకు 23 లక్షల 19 వేల 943 రూపాయల చెక్కుల రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , ఓబుల్ రెడ్డి , సుబ్బయ్య , కామిని మల్లికార్జున , షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ,తాటికొండ మహేష్ , కృపాకర్ , మారుతి ప్రసాద్ , జార్జ్ , వంటల గల భాస్కర్ రెడ్డి , సదాశివరెడ్డి , జాకీర్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే దంపతులు

### తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు.



**తిరుపతి రూరల్ (ఎల్లో సింగం)**

ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు.

అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే దంపతులు.

ఆలయం మండపంలోని ఎమ్మెల్యే పులివర్తి నాని గారి దంపతులను వేదపండితులు ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయవాడ గొల్లపూడి బిసిభవన్ నందు గౌ.రాష్ట్ర బిసి ,చేనేత మరియు జౌళి శాఖామాత్యులు సవిత ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బిసి కార్పొరేషన్ చైర్మన్లు ,కన్వీనర్లు సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల జనాభా కలిగిన నాగవంశీయులకు ప్రభుత్వం నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించి,కుల వృత్తులు లేని వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి,రాజధాని నగరంలో నాగవంశ కులానికి స్థలం కేటాయించి ,కళ్యాణ మండపం నిర్మిస్తున్న చోట నిధులు కేటాయించి మమ్మల్ని ఆదుకోవాలని శ్రీ. సవిత గారికి వినతిపత్రం అందచేయటం జరిగింది



ఈరోజు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం టిడిపి కార్యాలయం నందు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు గార్ల ఆధ్వర్యంలో ఈ నెల 16-11-2025 ఆదివారం విజయవాడ కొత్తూరు తాడేపల్లి బుద్ధా వెంకన్న గారి తోట నందు నిర్వహిస్తున్న కార్తీక వనసమారాధన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు గార్ల ఆధ్వర్యంలో ఈ నెల 16-11-2025 ఆదివారం విజయవాడ కొత్తూరు తాడేపల్లి బుద్ధా వెంకన్న గారి తోట నందు నిర్వహిస్తున్న కార్తీక వనసమారాధన కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్(కరపత్రం)ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా గౌ.బోండా ఉమా మహేశ్వర రావు గారిని మర్యాదపూర్వకంగా వనసమారాధన కార్యక్రమానికి నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు గారు కుల సంఘం నాయకులు,సభ్యులతో కలసి ప్రత్యేకంగా ఆహ్వానించటం జరిగింది.

# 8 కిలోమీటర్ల కాలినడకన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

## కనకగిరి గుట్టల్లో ఉన్న వీరభద్రుని కి ప్రత్యేక పూజలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చంద్రుగొండ. మండలం కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సాధారణ పౌరునిగా బుధవారం అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామ శివారులోని (కనకాద్రి) గుట్టలను సందర్శించారు. స్థానిక బెండాలపాడులోని ఆదివాసీ గిరిజనుల తో కలిసి సాధారణ వ్యక్తిగా ఉదయం ఏడు గంటల నుండి అడవిలోకి, కాలినడక తో పకృతి అందాలను ఆస్వాదించుకుంటూ, గుట్టలపై గల కాకతీయుల కాలంలో కట్టిన వీరభద్రునని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్ట పై కాకతీయులు నిర్మించిన కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కట్టడాలను చూస్తే ఎంతో ఆనందంగా ఉందని, అదేవిధంగా ఈ కట్టడాలను ప్రాచీన కాల దేవాలయం ను రక్షించుకోవడం మన బాధ్యతని, ఈ సంపదను రాబోయే తరాలకు కూడా మనం అందించాలని అని అన్నారు.. త్వరలోనే ఈ అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా కనకాద్రి గుట్టపై ఉన్న వీరభద్ర స్వామి ఆలయం వద్ద, హస్తాల వీరన్న స్వామి వారి వద్ద , సమ్మక్క సారక్క గద్దల వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేపిస్తానని అన్నారు. బెండాలపాడు గ్రామంలో గల వెదురుతో తయారు చేసే బ్యాంబో కస్టర్ ఆయన సందర్శించారు. గిరిజనులు తయారు చేసే వెదురు ఉత్పదలను చూసి వాళ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ, డిప్యూటీ కలెక్టర్ మురళి దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, మరకాల రవీందర్ రెడ్డి, హెూటల్ నాగ, వెంకటేష్, బచ్చుళ్ళ వెంకటేష్, కారం నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అఖిలాకు అండగా సెంట్రల్ యూనియన్

## ఎక్సైజ్ మహిళ కానిస్టేబుల్.ఆత్మహత్యాయత్నం

**-స్పందించిన సెంట్రల్ యూనియన్ నాయకులు**

**-ఎక్చేంజ్ సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేసిన యూనియన్ నాయకులు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం జిల్లాలో గత మూడు రోజులుగా విధులను బహిష్కరిస్తున్న కొత్తగూడెం ఎక్చేంజ్ శాఖ ఉద్యోగులు. గత మూడు రోజుల క్రితం సీఐ జయశ్రీ వేధింపులు తట్టుకోలేక ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో ఎక్చేంజ్ శాఖలో ప్రకంపనాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా అఖిలకు సంఘీభావంగా బుధవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో బాధితురాలను పరామర్శించిన సెంట్రల్ యూనియన్ నాయకులు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్.జానయ్య కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతిపత్రం స్వీకరించిన సూపర్డెంట్ జానయ్య మాట్లాడుతూ నిష్పక్షపాతంగా జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. కిందిస్థాయి అధికారులకు కానిస్టేబుల్ లకు ఏ సమస్య వచ్చిన ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని ఎటువంటి అగైత్యాలు కు పాల్పడవద్దని అన్నారు. క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలతో అందరికీ ఇబ్బందులు తలెత్తుతాయని అదేవిధంగా మీ భవిష్యత్తుకు నష్టం కలుగుతుందని ఈ సందర్భంగా సూచించారు, తప్పుచేసిన ఎంతటి వారనైనా శిక్ష తప్పదా అని విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాజిరెడ్డి మాట్లాడుతూ ఎక్చేంజ్ మహిళ కానిస్టేబుల్ కు యూనియన్ నాయకులు రాజిరెడ్డి మాట్లాడుతూ ఎక్చేంజ్ మహిళ కానిస్టేబుల్ కు మద్దతుగా హైదరాబాద్ నుంచి ఇక్కడికి రావడం జరిగిందని ఎక్చేంజి డిపార్ట్మెంట్లో లో ఎవరికి ఏ కష్టం వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని పూర్తి వివరాలు మహిళ కానిస్టేబుల్ ని అడిగి తెలుసుకోవడం జరిగిందని విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూపర్డెంట్ జానయ్య ను కోరినామని వారన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం.

## రాష్ట మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.

## నవీన్ యాదవ్ గెలుపుకై కొత్వాలతో పాటు పాల్వంచ సుజాతనగర్ కాంగ్రెస్ నాయకులు ప్రచారం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ విజయం తథ్యం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, సుజాతనగర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హైదరాబాదులో ప్రచారానికి వెళ్లారు.బుధవారం జూబ్లీహిల్స్ లోని నియోజకవర్గ పరిధిలో బోరబండ,రాజు నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు,పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి శేఖర్,ఆర్టీఏ నెంబర్ బాదర్ల జోషి,కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఏడీఈ వై.వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, నాయకులు కాపా శ్రీనివాసరావు, ఎస్ కే అబీద్,చిమట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు అన్నదానం



తిరుపతి జిల్లా

సూళ్లూరుపేట, డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ నవంబర్ 5: శ్రీ నాగేశ్వరస్వామి ఆలయంలో భక్తి స్ఫూర్తితో అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. భక్తులకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు. అన్న దానం చేయడం జరిగినది ఎమ్మెల్యే దంపతులను ఆలయ చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణ రెడ్డి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదానం కార్యక్రమం ఆలయ పరిసరాలను భక్తి వాతావరణంతో నింపింది. ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు కొనసాగగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదానం మరియు ఇతర ఏర్పాట్లను ఆలయ చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణ రెడ్డి మరియు పాలక మండలి సభ్యులు స్వయంగా పర్యవేక్షించారు. భక్తుల సౌకర్యం కోసం అన్నదాన శాల, నీటి సదుపాయం, పార్కింగ్ వంటి అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా జరిగాయి. ఆలయ చైర్మన్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ, భక్తులకు సేవ చేయడం తమకు దైవ సేవతో సమానం అని తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు వేలాదిగా విచ్చేస్తారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు నిరంతరం పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు ఆలయ నిర్వహణపై ప్రశంసలు కురిపించారు. భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందదాయకమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సేవా స్ఫూర్తిని పెంచుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అన్నదానం అనంతరం శ్రీ నాగేశ్వరస్వామి స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మికత, సేవా భావం, సామాజిక చైతన్యం కలసిన ఈ కార్యక్రమం ను భక్తులు కొనియాడారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సావాలకు శ్రమజీవుల విరాళం100016/-

**-శ్రామికుల ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కిద్దాం.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతల ముగింపు సందర్భంగా జరిగే బహిరంగ సభ, ఉత్సావాల జయప్రదం కోసం అన్నివర్గాల నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. ఉత్సావాల జయప్రదానికి తాము సైతం అంటూ పట్టణంలోని పెద్ద బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమ శ్రమఫలితం నుంచి కూడబెట్టిన రూ.100016/- లను బుధవారం కార్మిక అడ్డాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులు, కర్షకులు, పేదవర్గాల జెండా ఎర్ర జెండానేని, వందేళ్లుగా ఎర్ర జెండాను మోస్తూ తమ సమస్యల పరిస్కారంకోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారన్నారు. శ్రామికుల ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కించి బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారా ప్రజావ్యతిరేక పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ల ఉత్సావాల సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరిగే బహిరంగ సభ,శ్రామికుల ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కించి బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారా ప్రజావ్యతిరేక పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ల ఉత్సావాల సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరిగే బహిరంగ సభ,ఉత్సావాలను సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి గెడ్డాడు నగేష్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణాచారి, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గుండాలకొనలో ఉప్పొంగిన భక్తిసాగరం

**-కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి దర్శనానికి పోటెత్తిన వేలాది మంది భక్తులు**
**-మండల శివాలయాల్లో విశేష పూజలు -భక్తి పారవశ్యంతో దీపారాధన**



చిట్వేల్, నవంబర్ 5 ఎల్లో సింగం ప్రతినిధి

హిందువులకు అత్యంత పవిత్రమైన మాసంగా భావించే కార్తీక మాసంలోని పౌర్ణమి (కార్తీక పౌర్ణమి) సందర్భంగా, చిట్వేల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గుండాలకొనలో భక్తుల రద్దీ ఆకాశాన్ని అంటింది. వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

**-తెల్లవారుజాము నుంచే రద్దీ:**
కార్తీక పౌర్ణమి అత్యంత శుభప్రదమైన రోజు కావడంతో, భక్తులు తెల్లవారుజాము నుంచే గుండాలకొనలోని స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ కట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

**-మహిళల ప్రత్యేక దీక్ష:**
ఈ పవిత్ర దినాన మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నదీ స్నానాలు ఆచరించి, ఆలయం వద్ద దీపాలు వెలిగించి భక్తి పారవశ్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దీపారాధన కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.

**-మండల శివాలయాల్లో పూజలు:**
గుండాలకొనతో పాటు మండల పరిధిలోని పలు శివాలయాల్లోనూ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివపార్వతులకు విశేష అలంకరణలుచేసి, ఆలయాల్లో భజనలు, కీర్తనలు జరిగాయి.

**-కమిటీ ఏర్పాటు:**
చిట్వేల్ పట్టణంలోని శివాలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, ప్రసాద వితరణ వంటి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ పూజారులు తెలిపారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# జూబ్లీహిల్స్ ప్రచారంలో

## మంత్రి పొన్న ప్రభాకర్ తో షేక్ పేట్ డివిజన్ ఇంచార్జ్

### గద్దల రమేష్ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ. టౌన్ హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప-ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో షేక్ పేట్ డివిజన్ ఇంచార్జ్ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించినారు ఈ సందర్భంగా గద్ద రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నియోజక వర్గ ఓటర్లకు వివరించినా గద్దల రమేష్.

# అభివృద్ధి పథంలో మరో అడుగు

**-రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కి ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ విప్**

నందిగామ, ఎల్లో సింగం రిపోర్టార్



NGIRALA SOWMYA
NANDIGAMA CONSTITUENCY
T. WHIP
LEGISLATIVE ASSEMBLY,
AVATHI.

+91 99630 17009
+91 85199 17009
: 08678 - 277009

Lr.No.01/WHIP/MLA/NDG/Works/Dt. 10.10.2025

To
Sri R. Krishnaiah Garu,
Hon'ble Member of Parliament (Rajya Sabha),
Government of India,
New Delhi.

Respected Sir,

Sub: Nandigama Constituency- Request for Sanction of Funds under MPLADS for "Construction of C C road from Veesam Nagamani House PWD Pumping Scheme in Ithavaram Village" of Nandigama Mandal Est Rs 72.00 Lakhs- Regarding.

ooOoo

I wish to bring to your kind notice the pressing need for the construction of a Cement Concrete (C.C.) road from Veesam Nagamani House to the PWD Pumping Scheme in Ithavaram Village, Nandigama Mandal, covering a length of 540 meters. This stretch of road is a vital link connecting National Highway-65 to the pumping scheme, serving not only as an access route for farmers transporting agricultural produce but also connecting the local burial ground.

Regrettably, the condition of this road has deteriorated significantly over time. The entire stretch has been badly damaged, posing severe inconvenience to commuters and jeopardizing the safety of local farmers and residents. Despite repeated appeals, no developmental work has been undertaken in this area for a long time.

In view of the above, I earnestly request your kind intervention and seek the sanction of Rs. 72.00 Lakhs from your MPLADS funds for the "Construction Cement Concrete (C.C.) road from Veesam Nagamani House to the PWD Pumping Scheme in Ithavaram Village, Nandigama Mandal". Your support in this matter will bring immense relief to the farming community and general public of the region.

Thanking you Sir,

Yours sincerely,

(TANGIRALA SOWMYA)

# 22/23, Kakani Nagar, Nandigama Village and Mandal, NTR Dist., Andhra Pradesh - 521 185

నందిగామ మండలం ఐతవరం గ్రామంలో రైతులు, గ్రామస్తుల దీర్ఘకాలిక కోరిక నెరవేరనుంది. మాజీ హోం మంత్రివర్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు 2025 అక్టోబర్ 10న తన సిఫార్సు లేఖ ద్వారా మీసం నాగమణి గృహం వద్ద నుంచి ఐతవరం పంపింగ్ స్కీము వరకు సిమెంటు (సీసీ) రోడ్డు నిర్మాణం కోసం రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కి తన ఎంపీ నిధులు మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి లక్ష్మీ శా రూ.44 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధుల మంజూరుతో గ్రామ ప్రజల సౌకర్యాలకు మార్గం సుగమనం కానుంది. ఈ సందర్భంలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం నాడు తన కార్యాలయం ద్వారా ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. "రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య , జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా సహకారంతో ప్రజల కోరిక నెరవేరింది. ఈ రహదారి నిర్మాణం పూర్తి అయితే రైతులు, గ్రామస్తులకు రాకపోకలు సులభతరం అవుతాయి," అని తెలిపారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 సిఎంపిఎఫ్ పెన్షనర్లు సిపిఆర్ఎంఎస్ సర్టిఫికేట్ క్యాంప్ ల నిర్వహణ.

### జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జీ.వీ కిరణ్ కుమార్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ - సిఎంపిఎఫ్ఓ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నామని, ఇందులో భాగముగా సిఎంపిఎఫ్ఓ పెన్షన్ పొందే మరియు సిపిఆర్ఎంఎస్ కార్డులు గల సింగరేణి మాజీ ఉద్యోగుల కొరకు కార్పొరేట్ ఏరియాలో 06.11.2025 నాడు ఉదయం 10.30 గంటలకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను నిర్వహిస్తామని కావున ఈ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు సద్వినియోగపరచుకోవాలని జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లకు విచ్చేసే సిఎంపిఎఫ్ఓ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు ఉదయం 10.30 గంటల లోగా ఈ క్రింద తెలిపిన ధృవ పత్రాలను తమ వెంట తీసుకురాగలరు.

1. భార్య భర్తల ఇరువురి ఆధార్ కార్డు జిరాక్స్
2. సిఎంపిఎఫ్ఓ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారుల మొబైల్ ఫోన్ (ఓటిపి కొరకు)
3. పెన్షన్ పేమెంట్ ఆర్డర్/ సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్ జిరాక్స్ లు
4. బ్యాంక్అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్.

# తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి

## బాలికల వసతి గృహాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కోండ్రు





రాజాం ఎల్లో సింగం

చంద్రబాబు నాయుడు విజనరీ నేత అని ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ అన్నారు. బుధవారం రాజాం, రేగిడి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.రేగిడిమండలంలక్ష్మిపురం గ్రామంలో బాలికల వసతి గృహంసారధి బాలికల హైస్కూల్ ఆవరణలోని బాలికల వసతి గృహం ప్రారంభించారు. రాజాం మండలం కొండంపేట గ్రామంలో సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేసారు.రాజాం మండలం వస్త్రపురికోలనీలో నూతన రేషన్ దుకాణం ను ప్రారంభించి, రేషన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పిల్లలు చదువు పై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ముఖ్యంగా బాలికలు చదువుకుంటే భవిష్యత్లో మంచి ఫలితాలు వస్తాయని, కుటుంబాలు ఎంతో బాగుపడతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి. సంక్షేమం రెండూ చక్కగా అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర కు ప్రధాన కేంద్రమైన విశాఖ మహానగరంకు అంతర్జాతీయస్థాయి ఖ్యాతిగాంచిన అనేక సంస్థలు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నాయంటే అది సిఎం చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ ల కృషి అని చెప్పక తప్పదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గురవాన నారాయణరావు, టంకాల కన్నంనాయుడు, కిమిడి అశోక్ కుమార్, దుప్పలపూడి శ్రీనివాసరావు, కోటి తదితరులు పాల్గొన్నారు. నంది సూర్యప్రసాదరావు, మరిపి జగన్మోహన్ రావు, కోటి తదితరులు పాల్గొన్నారు

# చిట్వేల్‌లో రూ. 42 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ**

**-మాటలతో కాదు, చేతలతో చూపుతాం': ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్**





చిట్వేల్, నవంబర్ 5: ఎల్లో సింగం ప్రతినిధి

చిట్వేల్ పట్టణంలో మౌలిక వసతుల కల్పన దిశగా మరో ముందడుగు పడింది. రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డిగార్ల ఆధ్వర్యంలో నేడు రూ. 42 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

చిట్వేల్ పట్టణంలోని సింగనమల వీధి నుండి గాజుల వీధి జంక్షన్ వరకు ఈ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను, దానిపై సిమెంట్ రోడ్డు (సీసీ రోడ్డు) రహదారిని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మరియు అరవ శ్రీధర్ మాట్లాడుతూ, వారి నాయకత్వం 'మాటలతో కాదు, చేతలతో'అభివృద్ధిని చూపిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని పల్లెల్లో మట్టి రోడ్లకు బదులుగా సిమెంట్ రోడ్లు నిర్మించబడతాయి. ప్రజల సౌకర్యం కోసం అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయి," అని వారు భరోసా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయి," అని వారు భరోసా ఇచ్చారు. చిట్వేల్ పట్టణాన్ని ఒక మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని స్వాగతించారు.

# నారాయణ తపోవన ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి శోభ

## తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ - కేవీపీ సుబ్బయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఘనం

చిట్వేల్, నవంబర్ 5 ఎల్లో సింగం ప్రతినిధి

అన్నమయ్య జిల్లా, చిట్వేల్ మండల పరిధిలోని తిమ్మాయపాలెం క్రాస్ సమీపంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నారాయణ తపోవన ఆశ్రమం నందు కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పవిత్రమైన కార్తీక మాసం చివరి పౌర్ణమి కావడంతో బుధవారం నాడు ఆశ్రమం భక్త జనసందోహంతో నిండిపోయింది.

**భక్తిశ్రద్ధలతో పూజలు:**

తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆశ్రమానికి తరలివచ్చారు. భక్తులు నారాయణ స్వామివారి దర్శనానికి క్యూల్లో నిలబడి భక్తి పరవశం చెందారు. ఆలయ పూజారులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాలు, పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు చేయడం, వేదమంత్రోచ్చారణల మధ్య హారతులు ఇవ్వడం ద్వారా కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.

**ఘనంగా అన్నదాన కార్యక్రమం:**

ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, కె.వి.పి. సుబ్బయ్య తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఆశ్రమం ఆవరణలో ఘనమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయగా, ఈ సేవను భక్తులు సంతోషంగా స్వీకరించారు.

**ఆశ్రమ నిర్వాహకుని సేవ:**

ఆశ్రమ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న రాజుగుంట గ్రామానికి చెందిన కనకరాజు మాట్లాడుతూ, ప్రతి ఏటా సమర్పణాభావంతో ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. "నారాయణ తపోవన ఆశ్రమం మన ప్రాంతానికి ఆధ్యాత్మిక కాంతివంతమైన కేంద్రంగాలిలి నిలుస్తోంది. భవిష్యత్తులో ఆశ్రమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతోంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర, వెంకటసుబ్బయ్య, గణేష్, పసల ప్రసాద్ తదితరులు పాల్గొని భక్తులకు సేవచేశారు. స్థానిక గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై భజనలు, హారతులు, నామసంకీర్తనలతో ఆశ్రమ వాతావరణాన్ని పూర్తి భక్తిమయం చేశారు. ఈ కార్యక్రమం తపోవన ఆశ్రమంలో విశేషంగా సాగి, ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.



# ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు

## ఎంపిక పోటీలను ప్రారంభించిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సి ఇ ఆర్ క్లబ్ నందు నిర్వహించిన ఎస్. జి.ఎఫ్.అండర్ 14, అండర్ 17, బాల బాలికలకు ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపిక పోటీలకు ఉమ్మడి జిల్లాలలోని పలు పాఠశాలలకు చెందిన 100మంది రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొనగా ఈ ఎంపిక పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీస్ ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల,బాలికలంతా చదువుతోపాటు క్రీడ పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారాక్రమశిక్షణ, ఆరోగ్యం తో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా ఉన్నత చదువులకు ,ఉద్యోగాలు ఉపయోగపడుతుందని శ్రీనివాస్ తెలిపారు బాల, బాలికలకు వయస్సు, బరువును అనుసరించి బాల,బాలికలకు పలు విభాగాలలో పోటీలలో నిర్వహించగా పోటీలలో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొందిన బాలబాలికలను ఉమ్మడి జిల్లారెజ్లింగ్ జట్టుకు ఎంపిక చేయడం జరిగింది

అండర్ – 14 బాలుర విభాగం
1) 35 కేజీ బి .తరుణ్
2) 38 కేజీ జి. రాహుల్
3) 41 కేజీ కే. కౌశిక్
4) 48 కేజీ పి .శివరాం

అండర్ 14 బాలికల విభాగం
1) 33 కేజీ కే.ప్రేరణ లక్ష్మీ ప్రసన్న
2) 39 కేజీ జి.తేజస్విని
3) 42 కేజీ కే.దివ్యశ్రీ
4) 46 కేజీ కె. మానస
5) 50 కేజీ జీ.పురందేశ్వరి

అండర్ 17 బాలుర విభాగము
1) 45 కేజీ బి. విగ్నేష్
2) 48 కేజీ కే. లిఖిత్ చరణ్
3) 51 కేజీ జి .బాలకృష్ణ
4) 55 కేజీ భరత్ కుమార్
5) 60 కేజీ పి .సందీప్
6) 65 కేజీ పి .రిషి
7) 71 కేజీ బి .సంపత్

అండర్ 17 బాలికల విభాగం
1) 40 కేజీ కే .పావని
2) 43 కేజీ పీ .సమీరా
3) 46 కేజీ డి .దీక్షిత
4) 49 కేజీ ఏ.శ్రావ్య
5) 57 కేజీ జి.హారిక
6) 65 కేజీ వి. సాయి శృతి
7) 69 కేజీ ఆర్ .గీత ఆర్షిని

అండర్ 17 గ్రీకోరోమన్ స్టైల్ బాలుర విభాగము
1) 45 కేజీ బీ. జగపతి
2) 48 కేజీ బి .గణేష్
3) 51 కేజీ ఎల్. అరుణ్
4) 55 కేజీ జి .సంతోష్
5) 60 కేజీ బి .అరుణ్
6) 71 కేజీ బి. చరణ్
7) 80 కేజీ టి.భాను

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఎంపిక పోటీల కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, పి.డీలు స్టెల్లా,మోతిలాల్, రవి ,వెంకన్న ,రజిని ,కవిత, రెజ్లింగ్ జాతీయ క్రీడాకారుడు

ఏ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడే సీనియర్స్ రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపికలు : పి. కాశీ హుస్సేన్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమేచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నేడు సీనియర్స్ రెజ్లింగ్ జిల్లా చెట్టును ఎంపిక చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాలు నిండిన క్రీడాకారులు తెలంగాణ ఒరిజినల్ ఆధార్ కార్డుతో ఉదయం 10 గంటలకు గ్రౌండ్ నందు హాజరు కావాలని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8,9 తేదీలలో హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని తెలిపిన రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. కాశీ హుస్సేన్.



# గన్నవరం మండలంలో “ఆత్మనిర్భర్ భారత్” కార్యక్రమం విజయవంతం



గన్నవరం, నవంబర్ 05 :ఎల్లో సింగం

గన్నవరం మండల పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో “ఆత్మనిర్భర్ భారత్” కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ?అనంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటించి “ప్రతి ఇంటా స్వదేశీ %–% ఇంటింటా స్వదేశీ” అనే నినాదంతో కూడిన స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం మండలంలో 15 మంది శక్తి ప్రముఖులను కూడా నియమించడం జరిగింది.

ముఖ్య అతిథులు, అధ్యక్షత :

ముఖ్య అతిథిగా : సూర్య లక్ష్మి నారాయణ హాజరయ్యారు.

అధ్యక్షత వహించినవారు: ?కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, గౌరవనీయులు చిగురుపాటి కుమార్ స్వామి, ?మండల అధ్యక్షులు నీలం అశోక్ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు : ?కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాదెండ్ల మోహన్, ?ఏఎంసీ డైరెక్టర్ కానూరు శేషమాధవి, అసెంబ్లీ కన్వీనర్ కురుమద్దాల ఫణికుమార్, ?నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ?మండల ఉపాధ్యక్షులు మోతే దుర్గారావు, ?మండల సెక్రటరీ పస్తం ప్రసాద్, ?మండల జనరల్ సెక్రటరీలు కిరణ్ సాయి, వెంకటకృష్ణ. ?ఉంగుటూరు మాజీ మండల అధ్యక్షులు రామ్ కోటి, గన్నవరం మాజీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,?మండల ఉపాధ్యాయులు పి. అనిల్, కోటేశ్వరరావు, ?ఆత్మనిర్భర్ భారత్ మండల కన్వీనర్ పాము సిద్ధూ, ?అబ్బూరి జాన్ ?అప్పల ఆనంద్, ?మండల సెక్రటరీ నాగరాజు, ?కొండ్రు ప్రకాష్ ?శివశంకర్ ?తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లంబాడిలను రెచ్చగొట్టేలా అనుచిత మాట్లాడుతున్నవారిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్లో సింగం

లక్ష్మీదేవి పల్లి మండలం . సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ ఈ సమావేశానికి ఉద్దేశించి సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడిలపై కొంతమంది కావాలనీ రాజకీయంగా ఎదగాలనె దురుద్దేశంతో దృ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు ఇలా అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేస్తూ లంబాడీలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న వారిపై ఇప్పటివరకు పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేయకపోవడం చాలా బాధకరమని చెప్పారు కులాల మధ్య గొడవలు సృష్టించే వాళ్లపై దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని చట్టాలలో ఉన్నప్పటికీ అలాంటి వారిపై కేసు నమోదు చేయకపోవడం ఆంతర్యం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయంపై పోలీస్ శాఖ వారు సమాధానం చెప్పాలని అన్నారు గిరిజన తెగల మధ్య ఇంతలా గొడవలు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రేక్షక పాత్ర పోషించడం చాలా దారుణ మన్నారు, ఇరువైపులా ఉన్న గిరిజన సంఘ నాయకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని సరి కాదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి గిరిజన తేగల మధ్య ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు ఈ యొక్క సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపల లాలు నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ , కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# డయాబెటిస్ పై అవగాహన ముఖ్యం తీపిని కాదు, ఆరోగ్యాన్ని ఆస్వాదించండి.

## “ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం” అవగాహన సదస్సులో సింగరేణి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లలిత.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లలిత ఏరియా వర్క్‌షాప్‌లో “ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం” సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం.సంస్థ కార్మికుల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏరియా వర్క్‌షాప్‌లో గురువారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్క్‌షాప్ డి.జి.ఎం. క్రిస్టోఫర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.డి.జి.ఎం. క్రిస్టోఫర్ మాట్లాడుతూ, కార్మికులు తమ వృత్తిపరమైన రక్షణతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలను తప్పక పాటించాలని ఉద్బోధించారు. సంస్థ సి.ఎం.డి. బలరాం మార్గదర్శకత్వంలో కార్మికుల సంక్షేమానికి సంస్థ కట్టుబడి ఉందని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు వాటిని ఎప్పటికప్పుడు అమలుపరుస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆరోగ్యవంతమైన కార్మికులే సంస్థకు అత్యంత బలమని ఆయన పేర్కొన్నారు.డాక్టర్ లలిత తన సందేశంలో, కార్మికులు డయాబెటిస్ పట్ల పూర్తి అవగాహన పెంచుకోవాలని కోరారు. “కార్మికులు పౌష్టికాహారం తీసుకోవాలి. అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, అధిక కొవ్వు పదార్థాలు, మద్యపానం, ధూమపానం వంటి దురలవాట్లు మానుకోవాలి” అని సూచించారు.ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ వ్యాయామం మరియు అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, అధిక కొవ్వు పదార్థాలు, మద్యపానం, ధూమపానం వంటి దురలవాట్లు మానుకోవాలి” అని సూచించారు.ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ వ్యాయామం మరియు నడక,మితాహారం మరియు తృణధాన్యాల వినియోగం,తాజా ఆకుకూరలు, శాకాహారం ఎక్కువగా తీసుకోవడం,ఒత్తిడిని తట్టుకోవడానికి ధ్యానం, యోగా వంటి పద్ధతులు పాటించడం.ముఖ్యంగా డయాబెటిస్ రోగులు వైద్యులు సూచించిన మందులు క్రమం తప్పకుండా వాడాలని, వారి సలహా లేకుండా ఆపడం లేదా మార్చడం చేయకూడదని డాక్టర్ లలిత తీపిని తగ్గించుకోవాలని ప్రత్యేకంగా కోరారు. అలాగే, షుగర్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని స్పష్టం చేశారు. కార్మికులు డయాబెటిస్ నియంత్రణపై తమ సందేహాలను అడుగగా డాక్టర్ లలిత వారికి డయాబెటిస్ పట్ల వారికి ఉన్న సందేహాలకు సమాధానం ఇచ్చి స్పష్టమైన పరిష్కార మార్గాలు చూపించించారు. ఈ కార్యక్రమానికి గుర్తింపు కార్మిక సంఘం ఎ.ఐ.టి.యు.సి. పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, సంస్థ చేపడుతున్న ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలను కార్మికులు సద్వినియోగం చేసుకొని, డాక్టర్లు పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, సంస్థ చేపడుతున్న ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలను కార్మికులు సద్వినియోగం చేసుకొని, డాక్టర్లు తెలిపిన ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ మెరుగైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ సూపరింటెంట్ ఇంజనీర్ బి. శంకర్, అనిల్, ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి పిట్ కార్యదర్శి సత్తార్ పాషా,అన్ని సెక్షన్ల కార్మికులు, సూపర్వైజర్లు, అప్రెంటిస్ ట్రైనీలు పెద్ద సంఖ్యలో పాల్గొని డయాబెటిస్ నియంత్రణపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# కుల, చేతివృత్తి దారులకు శాశ్వత ఉపాది

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కుటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు



విజయవాడ (చంద్రగిరి) ఎల్లో సింగం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తిదారులు నిలదొక్కుకునేలా ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత స్పష్టంచేశారు. కార్పొరేషన్ చైర్మన్లకు నిధులు, విధులతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ %జ=% రాజన్ పది కార్పొరేషన్ చైర్మన్లతోనూ, డైరెక్టర్లతోనూ మంత్రి సవిత భేటీ అయ్యారు. ఆదరణ 3.0 పథకం అమలులో భాగంగా తమ కుల వృత్తులకు ఏవిధమైన పరికరాలు కావాలో అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, తిరుచానూరు 7 వ వార్డ్ నెంబర్. %ూ%. ముని రత్నం రెడ్డి మీడియాతో అన్నారు ఆయా కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

# జిల్లా ప్రజలకు ‘ధర్మ అందించిన సేవలు చిరస్మరణీయం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సుజాతనగర్. మండలం గిరిజనముల సంక్షేమం, హక్కుల పరిరక్షణకోసం గుగులోత్ ధర్మ నిర్వహించిన ఉద్యమాలు నేటితరానికి ఆదర్శమని, ఆయనలేని లోటు తీర్చలేనిదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, గిరిజన నేత గుగులోత్ ధర్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా సుజాతనగర్ మండలంలోని మంగపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధర్మ విగ్రహావిష్కరణ, సంతాపసభలో అయన పాల్గొని మాట్లాడారు. గుగులోత్ ధర్మ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమాలకు దిక్షుచిలాంటివారని, ఎన్నో ప్రజా, రైతు, గిరిజనోద్యమాలకు నాయకత్వం వహించారని, ప్రజలకు ఒక్కతాటిపైకి తెచ్చి ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారా సమస్యల పరిష్కరంకోసం నిరంతరం శ్రమించాడని కొనియాడారు. అనంతరం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు భూక్యా దస్రు, కుమారి హన్మంతరావు, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి అభినందనలు తెలిపిన రంపచోడవరం ఎమ్మెల్యే

### కర్ణాటక రాష్ట్ర లా యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆఫ్ లాస్ డాక్టరేట్ అందుకున్న గవర్నర్



రంపచోడవరం నవంబర్ 5 (ఎల్లో సింగం ప్రతినిధి) :న్యాయ వ్యవస్థకు చేసిన కృషికి తగిన గుర్తింపు పొందిన గవర్నర్ అబ్దుల్ నజీర్ గారి మార్గదర్శకత్వం ఆదర్శ ప్రాయమని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర లా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్గారికి అభినందనలు తెలిపారు. ఈయనకు ఈ గౌరవం రావటం మన రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. న్యాయవ్యవస్థకి ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. పూర్వపు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ప్రస్తుతం మన రాష్ట్ర గవర్నర్ గా ఆయన చేస్తున్న సేవలు ఆదర్శ ప్రాయమన్నారు. స్ఫూర్తిదాయక నాయకత్వం, మంచి మార్గదర్శకత్వం ఆయనకే సొంతం అన్నారు. ఆయన సేవలకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లా యూనివర్సిటీ వారు డాక్టర్ ఆఫ్ లాస్ (%ఎశీఅశీత్ఖుతీఎ ఝబయ%) గౌరవ డాక్టరేట్ తో సత్కారం చేయటం శుభపరిణామని కొనియాడారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రము మరింత ప్రగతి పథంలో పయనించడానికి స్ఫూర్తి నిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## వైద్య సేవలు అందుతున్న తీరుపై కేంద్ర వైద్య బృంద సభ్యులు సందర్శన...





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
గిరిజన,గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై కేంద్ర వైద్య బృంద సభ్యులు (సిఆర్ఎమ్ టీమ్) క్షేత్రస్థాయిలో జిల్లాలో పర్యటన చేసి పరిశీలించారు. కామన్ రివ్యూ మిషన్ లో బాగంగా డా. భవానీ సింగ్, అంకుర్ శర్మ లతో కూడిన బృంద సభ్యులు బుధవారం బత్తిలి,కురుపాం ప్రభుత్వ ఆసుపత్రుల్లో తనిఖీలు చేపట్టా రు.తొలుత జిల్లా కలెక్టర్ తో కలెక్టరేట్ లో సమావేశమై జిల్లాలో ఆరోగ్య పరిస్థితు లు,వైద్య సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు పరిశీలనలో భాగంగా ఆరోగ్య కార్యక్రమాలు ద్వారా ప్రజలకు ఏ రీతిన వైద్య సేవలు అందిస్తున్నారు, ప్రభుత్వ పథకాలు ఏ మేరకు చేరువవుతున్నాయో రాష్ట్ర బృంద సభ్యులతో కలిసి పరిశీలన చేశారు.వైద్య అదికారులు, వైద్య సిబ్బంది లతో సమీక్షించి ఆరోగ్య కార్యక్రమాలపై ఉన్న పరిజ్ఞానాన్ని, పని తీరు తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రా లు,ఆసుపత్రి వివిధ విభాగాలను,ఆవరణ పరిశీలించారు.వైద్య పరికరాల పనితీరు పరిశీలించారు. ఐఈసి గోడ పత్రికల ప్రద ర్శన తిలకించారు. టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ లను అందజేశారు.గ్రామీణ ప్రజలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై తెలుసుకున్నారు. బతిలి జెడ్.పి హైస్కూల్ సందర్శించి విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై పరిశీలించారు.జిల్లాలో అధిక భాగం గిరిజన, గ్రామీణ ప్రాంతాలతో కూడిన, భౌగోళిక పరిస్థితులతో కొంతవరకు అవాంతరాలు చోటుచేసుకున్నపటికీ వైద్య సేవలు అందిస్తున్న తీరుపై బృంద సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో చేపట్టిన పరిశీలనల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిబి స్టేట్ కన్సల్టెంట్ ప్రశాంత్,సూపరింటెండెంట్ డా. సందీప్, వైద్య శాఖ ప్రోగ్రాం అధికారులు డా.వినోద్ కుమార్ ,డా. కౌశిక్,వైద్యాధికారులు డా.రవీంద్ర,డా.దామోదర్,వైద్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా రంగంలో చిరస్మరణీయుడైన కిల్లాన మోహన్ బాబుకు ఘనంగా నివాళులు

### అలుపెరుగని వీరులు తండ్రి కొడుకులు ఆర్టికల్‌ను స్మరించిన ఎమ్మెల్యే బేబినాయన.



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి రాజ కళాశాలలో ఆంగ్ల ఉపాధ్యా యుడిగా, పాత్రికేయ రంగంలో రాష్ట్రస్థాయి లో గుర్తింపు పొందిన కిల్లాన మోహన్ బాబు మరణం పత్రికా వర్గాలను, సహచరులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఆయన స్మారకార్థం బొబ్బిలి సూర్య రెసిడెన్సీలో సీనియర్ పాత్రికేయులు కందుల శ్రీనివాస రావు (వాసు ) ఆధ్వర్యంలో స్థానిక పత్రికా మిత్రులు ఘనంగా సంస్కరణ సభను నిర్వ హించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్ర మానికి బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ము ఖ్య అతిథిగా హాజరై మోహన్ బాబు కు పుష్పాంజలి ఘటించి, ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని స్మరించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడు తూ "అలుపెరుగని వీరులు తండ్రి కొడుకు లు" అనే శీర్షికతో మోహన్ బాబు రాసిన వ్యాసాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనను ఆదర్శప్రాయ పాత్రికేయుడిగా అభివర్ణించా రు.ఆయనతో నాకు ఉన్న అనుబంధం వ్యక్తిగతంగా ఎంతో మమకారభరితమైంది. ఆయన జీవితం యువ పాత్రికేయులకు ఆదర్శం" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆర్థిక సం ఘం సభ్యులు తూముల భాస్కరరావు, రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, మాజీ పురపాలక ఉపాధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్లు కాకల వెంకట్రా వు, యూటీఎఫ్ మహిళా నాయకురాలు కె. విజయగౌరి, గ్రీన్ బెల్ట్ సంఘం అధ్యక్షుడు ఎస్.వి. రమణమూర్తి, కమ్యూనిస్టు పార్టీ నాయకులు పీ. శంకరరావు, ఎం. శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నాయకుడు పుల్లెల శ్రీనివాస్, రాజా కళాశాల ఉపాధ్యాయుడు డాక్టర్ చొడగంజి రవి, ముగడ వెంకటరమ ణ, కోటగిరి హర్ష , మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

## వైఎస్అర్‌సిపిని విడిచి టీడీపీ తీర్థం పుచ్చుకున్న 77 కుటుంబాలు

కుప్పం నవంబర్ 5 (ఎల్లోసింగం)
కుప్పం మండలం లో ఉర్ల ఓబనపల్లి పంచాయతి అధ్యక్షులు సమాక్ష్యంలో ఊర్లఓవనపల్లి పంచాయితీ నుండి 50,మోట్లచేను పంచాయతి నుండి 27 మొత్తం 77 కుటుంబాలు, ఈరోజు వైసిపి ని వీడి తెదేపా లోకి వచ్చారు.చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి చూసి అందరూ టీడీపీ లో చేసినారు. తెదేపా నాయకులందరూ సహృదయంతో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ,మరియు టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



జైచంద్రబాబు??

## కింజంగి గ్రామం లో అగ్నిఅస్త్రం తయారీ




వంగర రాజాం ఎల్లో సింగం
మండలం లో మరువాడ ప్రకృతి వ్యవసాయ యూనిట్ పరిధిలోని కింజంగి గ్రామం లో యూనిట్ ఇంచార్జ్ ఆర్నేపల్లి సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో రైతులు కు అవగాహన కల్పించి అగ్నిఅస్త్రం తయారు చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ ఈ అగ్ని అస్త్రం కాషాయం మొక్క జొన్న పంట ని ఆశించే కత్తెర పురుగు ను నివారిస్తుంది అని కాయగూరలు కాయ తోలుచు పురుగు ను నివారిస్తుంది అని చెప్పారు తయారు చేసిన కాషాయం 6 నెలలు నిల్వ ఉంటుంది అని చెప్పారు తయారీ విధానం కావలిసిన పదార్ధాలు వేపాకులు 3 కిలోలు, పచ్చిమిరప కాయలు 1 కీలో, వెల్లుల్లి 1/2 కీలో, పోగాకు కాడలు ఆవు మూత్రం 10 లీటర్లు 1 కీలో, పై పదార్థాలు వేరు వేరు గా దంచి ఒక టబ్బు తీసుకొని అందులో ఆవు మూత్రం వేసుకొని దంచిన అన్ని పాదార్ధాలు వేసిన నాలుగు పొంగులు వచ్చు వరకు పొయ్యి పైన మరగా బెట్టాలి మరిగిన దానిని దించి రెండు రోజులు చల్లారాలి రెండు రోజులు తరువాత వడ కట్టి ఎకరానికి 3 లీటర్లు నుండి 5 లీటర్లు పిచికారీ చెయ్యాలి అని రైతులు ఈ కాషాయం ఉయోగించేకొని తక్కువ ఖర్చు తో పురుగులు తెగుళ్లు నివారించుకోవచ్చు అని సూచించారు ఈ కార్యక్రమంలో %ఙఎతీజూ% వేమిరెడ్డి పోలినాయుడు, ప్రొటెన్షియల్ %ఙఎతీజూ% లు %ఎష్ట్ర% విజయ్ కుమార్, %స్త్ర% అనసూర్య, మరియు రైతులు పాల్గొన్నారు





నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం లోని మురుగుళ్ల గ్రామం పచ్చా శేషయ్య కుమారుడు రజనీకాంత్ గారు కిడ్నీ సంబంధిత వ్యాధులకి వైద్యం చేయడమే కాదు లివర్ %తీఖఅంజూశ్రీఖత్ఫ్ఙశీఅ% లో గొప్ప %ంబతీస్త్రవశీఅ% . వారు ప్రస్తుతం చెన్నై లోని గ్లోబల్ హాస్పిటల్ లో వైద్య సేవలు అందిస్తున్నారు పేదలకు అండగా నిలుస్తూ మంచి వైద్యుడిగా పేరు సంపాదించుకున్నారు వారి సేవలు గుర్తించి తమిళనాడు గవర్నర్ సిట్ %=చీ =ూఎ×% గారు బెస్ట్ డాక్టర్ అవార్డ్ అందించారు . వారికి మన నియోజక వర్గ %మీూ% మరియు మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు అభినందించారు . వారికి బెస్ట్ అవార్డ్ ఇవ్వడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు

## జె సి రాజుకు నేషనల్ గ్లోరి అవార్డు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవాసంస్థ కారుణ్య ఫౌండేషన్ వ్యస్థాపక చైర్మన్ జె సి రాజు ఫౌండేషన్ ద్వారా 23 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపు నిస్తూ విశాఖపట్నానికి చెందిన కమ్యూనిటీ డెవలప్ మెంట్ సొసైటీ సంస్థ నేషనల్ గ్లోరి అవార్డు 2025 కు ఎంపిక చేసింది. ఇందుకు సంబందించిన ఆహ్వాన పత్రాలను సి డి సి సంస్థ పంపించినట్లు జెసి రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవార్డ్ ను ప్రముఖుల చేతులమీదుగా ఈ నెల 9 వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీ సాయి ప్రి య బీచ్ రిసార్ట్స్,ఋషికొండ, విశాఖపట్నం నందు ప్రధానం చేయనున్నట్లు సి డి సి సొసై టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ అన్నపూర్ణ తెలియజేసినట్లు జెసి రాజు తెలిపారు.

# రిటైర్ అయ్యే వయసులో సెటైర్లు అవసరమా..?

◆40రోజుల్లో.. మీ40 ఏళ్ల చరిత్రను ఎమ్మెల్యే దగ్గుపాటి భూస్థాపితం చేశారు

◆అనంతపురం అభివృద్ధికి మీరు, మేయర్ గ్రహణంలా పట్టుకున్నారు

◆అనంత వెంకటరామిరెడ్డి పై తెలుగు మహిళల ఆగ్రహం




అనంతపురం ఎల్లో సింగం

రిటైర్ అయ్యే వయసులో సెటైర్లు వేస్తున్నారంటూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిపై తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని విమర్శలు చేశారు. అనంత వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యలపై తెలుగు మహిళలు నేడు అర్బన్ టిడిపి కార్యాలయం నందు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని మీడియాతో మాట్లాడుతూ అనంత వెంకటరామిరెడ్డికి వయసు మీద పడి, మతిమరుపుతో పాటు కంటిచూపు కూడా మందగించిందన్నారు. మీరు 40ఏళ్లలో చేయలేని అభివృద్ధి.. 16 నెలల్లోనే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసి చూపిస్తున్నారన్నారు. మీ బూజు పట్టిన చరిత్ర గురించి అందరికీ తెలుసనని..మీ సొంత పార్టీ నాయకులకు ద్రోహం చేసి.. మీకు సలాం కొట్టే రబ్బర్ స్టాంప్ వసీంని మేయర్ చేశారన్నారు. మీ ఇద్దరి వల్ల నగరపాలక సంస్థ భ్రష్టు పట్టిందన్నారు. 40 రోజుల్లో మీ 40ఏళ్ల చరిత్రను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూస్థాపితం చేశారన్నారు. మీకు కృష్ణాజలాలు మాత్రమే తెలుసు అన్నది నిజమేనని.. కాంట్రాక్టర్లను బెదిరించి కమీషన్లు వెనకేసుకోవడానికి దానిని వాడుకున్నారన్నారు. హంద్రీనీవాని ఆరోజు ప్రారంభించింది ఎన్టీఆర్, కార్యరూపం దాల్చేలా చేసింది చంద్రబాబు అన్నారు. జలయజ్ఞం పేరుతో మీ మహామేత, మీరు ఎంత వాటాలు పంచుకున్నారని ప్రశ్నించారు. అవినీతికి కేరాఫ్ అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు భూకబ్జాలు, సెటిల్మెంట్లతో తాండవం చేస్తారన్నారు. మీరు, మేయర్ ఇద్దరు రాహు కేతువుల్లా అనంతపురం అభివృద్ధికి గ్రహణంలా పట్టుకున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి 16 నెలల్లోనే అనంతపురం రూపులేఖలు మార్చారని.. ఇది మీకు కనిపించడం లేదా అని నిలదీశారు. మాప్రభుత్వం వచ్చాక కల్తీ మద్యం తాగి ఒక్కరైనా చనిపోయారా అని నిలదీశారు. ఇప్పుడు ఆ కేసులో వైసిపి నాయకులు వరుసగా అరెస్టులవుతున్నారన్నారు. మీ అవినీతి దాహానికి డంపింగ్ యార్డ్ లో చెత్త, మున్సిపల్ కార్మికుల పనిముట్లు, వంకరటింకల రోడ్లు ఇలా అనేకం కనిపిస్తాయన్నారు. మరోసారి ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా ముందుకు వెళ్తామని సంగా తేజస్విని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుమహిళలు నేహా అయేషా, శోభా, వరాలమ్మ, వెంకటలక్ష్మి, శశికళ, అక్షిత, మాధవి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా కేదారేశ్వర వ్రతాలు

వంగర రాజాం ఎల్లో సింగం

మండలంలో వంగర సంగాం. మగ్గురు. వాణి అగ్రహారం. కొప్పర కొత్తవలస. బంగారు వలస. జగన్నాథవలస. నీలాయవలస. భాగేం పేట. పట్టు వర్ధనం.పలు గ్రామాల్లో కేతారేశ్వర వ్రతాలు మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయానే లేచి తలస్నానాలు ఆచరించి ఖటోర ఉపవాసంతో శ్రీ పార్వతీ పరమేశ్వర కేదారేశ్వర వ్రతం నకు కావలసిన ఉసిరిక పత్రి మారేడు పత్రి మర్రి కొమ్మలు మర్రిపల్లు దుక్షిణ పుల్లలు చెరుకు నోముతాలు.వంటి పూజ కుకావల్సిన సామగ్రిని సమకూర్చుకొని కుటుంబం మరియు స్నేహితులతో కేదారేశ్వర ఉందని పూజలు ఆచరించారు. ఈ కేదారేశ్వర వ్రతముఆచరించడం వల్ల అష్టైశ్వర్యాలు లభిస్తాయని భక్తులు ప్రగాడ నమ్మకం.ఈ వ్రతం భార్యాభర్తల మధ్య ప్రేమ, అనుబంధాన్ని పెంచుతుంది.అని భక్తులకు ప్రగాఢ నమ్మకం కేదారేశ్వర వ్రతం హిందువులు ఆచరించే ఉత్కృష్టమైన వ్రతము. కార్తీక మాసములో చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసి వున్నరోజు కార్తీక పౌర్ణమి వస్తుంది. ఈరోజు ఇంటిల్లిపాది కఠోర ఉపవాసాలుండి. కేదారేశ్వరుని రూపంలో ఉన్న శివుడిని ధ్యానిస్తారు. ఈ నోము నోచుకున్నవారికి అష్టైశ్వర్యాలకు, అన్నవస్త్రాలకు లోటుండదని భక్తులకు అపారమైన నమ్మకం. వ్రతం పూర్తి చేసిన అనంతరం నక్షత్రదర్శనం చేసుకుని స్వామికి నివేదించిన వాటినే ప్రసాదంగా తీసుకుంటారు.ఈ వ్రత మహత్యం వలననే పార్వతీదేవి శివుని అర్ధశరీరాన్ని పొందినదని పురాణాలు చెబుతున్నాయి. పార్వతి.కైలాస పర్వతాన్ని విడిచిపెట్టిన



తర్వాత, వాల్మీకి ఋషి సలహా మేరకు పార్వతీదేవి 21 రోజుల పాటు ఈ వ్రతం చేసి, శివుడిని తిరిగి పొందింది. ఈ వ్రత ప్రాముఖ్యత వల్ల భార్యాభర్తల మధ్య ప్రేమ పెరుగుతుందని నమ్ముతారు. ఒకసారి పార్వతీదేవి శివుని విడిచిపెట్టి కైలాసం నుండి వెళ్ళిపోయింది. శివుడు తన అర్ధభాగాన్ని (అంటే పార్వతిని) కోల్పోయాడు.వాల్మీకి సలహా: దీనితో, పార్వతీదేవి తిరిగి శివునితో కలవడానికి వాల్మీకి ఋషి సలహా తీసుకుంది. వాల్మీకి ఋషి ఆమెకు కేదార వ్రతం చేయమని సూచించాడు.పార్వతీదేవి 21 రోజుల పాటు ఈ వ్రతాన్ని పూర్తి చేసి. ఈ వ్రతంలో 21 నాట్లున్న దారాన్ని ఉపయోగించి పార్వతి దేవి పూజించిందనివ్రతం పూర్తి చేసిన తర్వాత, శివుడు ఆమె కోరికను తీర్చి ఆమెతో తిరిగి కలిశాడు.అని ఈ వ్రతం చేయడం ద్వారా పార్వతి శివుని అర్ధశరీరాన్ని పొందిందని పురాణాలు చెబుతాయి. వ్రతం పూర్తి అయిన తర్వాత, నక్షత్రాలను చూసి, స్వామికి నివేదించిన ప్రసాదాన్ని భక్తులు స్వీకరిస్తారు.



ముదినేపల్లి::::ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి::::

శింగరాయపాలెం చేవూరిపాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ రోజు శ్రీ స్వామి వారి హుండీలను తెరిచి లెక్కించగా 134 రోజులకు గాను రూ,,13,79,953/-మరియు అన్నదానము రూ,,174,578/- మొత్తము 15,54,531/-ఆదాయం మరియు వెండి 750 గ్రాములు బంగారం 2.500 మిల్లి గ్రాములు వచ్చిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి ఆర్ గంగా శ్రీదేవి, తెలియజేశారు ఈ కార్యక్రమానికి మావుళ్ళమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్,బి. మహాలక్ష్మి, నగేష్, సింగరాయపాలెం గ్రామస్తులు బొంగు రవికుమార్ , శ్రీహరిపురం సర్పంచి పరసా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

# వీర బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన

## డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ

శృంగవరపుకోట, కొట్టాంఎల్లో సింగం

ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ గొంప క్రిష్ణ ఇటీవల కొట్టాం గ్రామం లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మితమైన శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించారు.ఆయనకు ఆలయ పురోహితులు పూర్ణకలశాలతో, వేదమంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలోని 100 మంది నిరుపేద వృద్ధులకు శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సుమారు ?20,000 విలువైన రగ్గులను పంపిణీ చేశారు.అలాగే కొట్టాం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, వైద్యసదుపాయాలు, వసతులపై వివరాలు తెలుసుకొని సిబ్బందితో మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి అవసరమైన సదుపాయాల కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ రావు, ప్రసాద్, రెడ్డి అప్పల సత్యం, శ్రీనివాస్, జుత్తాడ రామ సత్యం , వినాయకపల్లి సర్పంచ్ సన్యాసినాయుడు, గోపాలపల్లి సర్పంచ్ మహేశ్వర్ రావు, గోరపల్లి ఈశ్వరరావు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానంలో పూర్ణాహుతి హెూమానికి హాజరైన తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి

తిరుపతి (ఎల్లో సింగం)



తిరుపతి ప్రసిద్ధ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో పూర్ణాహుతి హెూమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి సతీసమేతంగా హాజరై,గంగమ్మ దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులకు దేవస్థానం చైర్మన్,పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు,ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో తితిదే పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, తెదేపా స్టేట్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ , తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం చైర్మన్ మహేష్ యాదవ్ (మక్కి యాదవ్),పాలకమండలి సభ్యులు వారి కుటుంబ సభ్యులతో కలసి పూజలు నిర్వహించడం జరిగింది.

# గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి రూరల్ (ఎల్లో సింగం)

తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి అవిలాల పంచాయతి లో టీడీపీ మహిళానేత కార్పొరేటర్ అన్నా అనిత సమీప బంధువు పాసం రాధాకృష్ణ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని,శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కార్యనిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలకడం జరిగింది.



# తెలుగుదేశం పార్టీ నాయకుడు త్రిలోక్ జన్మదిన సందర్భంగా

## ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంచిపెట్టిన వైస్ చైర్మన్ త్రిలోక్ భారతి




**కుప్పం నవంబర్ 05/ ఏలో సింగం**
తెలుగులో కన్నా తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వ్యక్తి ఆయనకు ఎలాంటి సమస్య రాకూడదు కానీ ఉన్నా కూడా దేవుడు ఆయన్ని కాపాడుతాడు ఈరోజుపుట్టినరోజు సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో శ్రీ లో భారతి రోగులకు పండ్లు పంచి పెడుతూ వారి రోగుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటూ వారీ ఆరోగ్య పరిస్థితులను మరింత శ్రద్ధగా చూసుకోవాలని హాస్పిటల్ సిబ్బందికి వారి ఆశీస్సులు ఆయనపై ఉండాలని కోరుతూ త్వరలో మన మధ్యలోకి రావాలని కోరుకుంటూ ఆ తిరుపతి గంగమ్మ ఆశీస్సులు ఆయనపై ఉండాలని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షల త్రిలోక్ సతీమణికి తిరుపతి గంగమాంబ అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడు తోడుగా ఉంటుందని తెలియజేసుకుంటున్నాము కుప్పం నియోజకవర్గ ప్రజలు ఆయన రాక కోసం వేయికళ్లతో ఎదురు చూస్తూ ఇలాంటి పుట్టినరోజు లు ఎన్నో జరుపుకోవాలని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారి కుటుంబానికి పై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు జన్మదిన శుభాకాంక్షలు త్రిలోక్ తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పం ఏరియా హాస్పిటల్ వైస్ చైర్మన్ భారతి

# చేతుల శుభ్రతతో డయేరియా వ్యాధి దూరం



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
చేతుల పరిశుభ్రతతోనే డయేరియా వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చని నాయుడు వలస గ్రామ సర్పంచ్ నిడగంటి లక్ష్మీ అన్నా రు. బుధవారం పాఠశాల విద్యార్థులు , సచి వాలయ సిబ్బంది , ప్రజలతో కలిసి ఇన్ ఛా ర్జ ప్రధానోపాధ్యాయులు జె సి రాజు డయేరి యా పై అవగాహన ర్యాలీ గ్రామంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ ప్రజ లు డయేరియా బారిన పడకుండా అవగాహనతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నా రు. ఈసందర్భంగా జె సి రాజు మాట్లాడు తూ పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత పరి శుభ్రత ముఖ్యమన్నారు. చేతులు శుభ్ర తతో 80 శాతం వ్యాధులు దరి చేరవని అన్నారు.డయేరియా వ్యాధిని నియంత్రణ చేయొచ్చన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగటం అలవాటు చేసుకోవాలన్నారు. నా ణ్యతలేని, రోడ్ల కిరువైపుల అమ్మే తినుబండారాలకు దూరంగా ఉండాలన్నారు. అవగా హనతో ,పరిశుభ్రతను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకుంటే అతిసారవ్యాది బారిన పడకుం డా ఉండవచ్చని అన్నారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు ఎన్ సత్యం, రవిశంకర్, సచివాలయ సిబ్బంది రామకృష్ణ, రాజశేఖర్, రాము,మాలతి అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ జాతీయ ఫెల్లోషిప్ అవార్డు జర్నలిస్ట్ బరిగెల భూపేష్ కి జన్మదిన శుభాకాంక్షలు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**
కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని క్యాంపు కార్యాలయం లో సిపిఐ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్, అమరజీవి బరిగెల సాయిలు తనయుడు సిపిఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్



సహాయ కార్యదర్శి, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) నాయకులు జర్నలిస్ట్ బరిగెల భూపేష్ కుమార్ కు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, మరియు సిపిఐ, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు మరియు అన్ని ప్రజా సంఘాల జిల్లా నాయకులు.

# సీతంపేట లో వైభవంగా శ్రీనివాస కల్యాణం

## సంప్రదాయబద్ధంగానిర్వహించిన టీటీడీ వేదపండితులు

**సీతంపేట నవంబర్ 5(ఎల్లో సింగం)**
సీతంపేట మండల కేంద్రంలో బుధవారం టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన



శ్రీనివాస కల్యాణం భక్తులను పరవశింజేసింది. జి టి డబ్లూ ఎ హైస్కూల్ మైదానంలో శోభాయమానంగా తీర్చిదిద్దిన వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను అధిష్టింపజేసి టీటీడీ వేద పండితులు హైందవ సంప్రదాయ పద్ధతితో కల్యాణాన్ని నిర్వహించారు.ఈమేరకు అమ్మవార్ల తరపున ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దంపతులు కంకణాలు ధరించి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు.వచ్చిన భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలుఅందజేశారు.కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై అమ్మన రావు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.శ్రీనివాసుని కల్యాణాన్ని కనులారా విక్షచెందుకు చెందుకు పలువురు ప్రముఖులు వీరఘట్టం పాలకొండ భామిని పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులుఅధిక సంఖ్యలో తరలివచ్చారు.

# పాలకొండ పాత రెవిన్యూ డివిజన్ ను జిల్లా చేయాలి

## శ్రీకాకుళం జిల్లాలో కలపాలి



**సీతంపేటనవంబర్05(ఎల్లోసింగం)**
కేంద్రమంత్రికిపాలకొండ జిల్లా సాధన సమితి విజ్ఞప్తి ఆధ్వర్యంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడునిపాలకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల భూదేవితో కలిసి శ్రీకాకుళంరూరల్ కల్లేపల్లి గ్రామంలో విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది.పాలకొండ పాత రెవెన్యూ డివిజన్ ను జిల్లా చేయాలి లేదాశ్రీకాకుళం జిల్లాలో కలపాలని కోరుతూ జరుగుతున్న ఉద్యమంగురించి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. జిల్లాలపునర్విభజన జరిగిన నష్టాన్ని పోర్చుడానికి నా వంతు ప్రయత్నంచేస్తానని,మంత్రివర్గ ఉప సంఘం దృష్టికి తీసుకెళ్తానని సందర్భంగానేను ఈ అంశాన్ని లేవనెత్తానని హామీ ఇచ్చారు.మంత్రి ని కలిసిన వారిలో సాధన సమితి అధ్యక్షులు కనపాకచౌదరి నాయుడు,అధ్యక్షుడు బుడితి అప్పలనాయుడు, సాధన సమితినాయకులు సబ్బ నానాజీ, తుమ్మగుంట శంకర్రావు, రుంకు రామకృష్ణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వల్లూరు సత్య నారాయణ, తెలుగుదేశం పార్టీపట్టణ మాజీ గుమ్మడి సింహాద్రి, బిజెపి నాయకులు పవన్ సాయి, పైలఅక్కల నాయుడు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులువెన్నపు వెంకట రమణ, దుంపల రమేష్ బాబు, భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు దుప్పాడ గణేష్, శాసపు సర్వారావు, గుమ్మడిగోవింద రావు, గుడివాడ నీటి సంఘం డైరెక్టర్ పామోటి వైకుంఠరావు తదితరులుపాల్గొన్నారు.

# సహజ పద్ధతులతో నేల సంరక్షణ




**సీతంపేట నవంబర్ 5(ఎల్లో సింగం)**
సహజ వ్యవసాయ పద్ధతి అవలంబించడం ద్వారా నేల సంరక్షణతోపాటుఆరోగ్యకర ఆహారం అభివృద్ధి చెందుతుందని నాబార్డ్ జనరల్ మేనేజర్ పహాడ్ సింగ్ తెలిపారు. ఐఎఫ్ఎడి, ఎఐఐసి అధికారులు మండలంలో బుధవారం బూర్జగూడ,గుజ్జీ, దుగ్గి, చిన్న పొల్ల, జయపురం గూడ, గడిగుజ్జి గ్రామాల్లో పర్యటించారు.ఈ ప్రాంతంలో అమలవుతున్న వ్యవసాయ పద్ధతులను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల గురించి ఆర్ట్స్ డైరెక్టర్ సన్యాసిరావు వారికి వివరించారు.అనంతరం చిన్న పోల్ల గ్రామంలో ఏర్పాటు చేసినసమావేశంలోౖ రైతులతోమాట్లాడారు. ఈకార్యక్రమంలో శంకర్రావు మాతోట చైర్మన్ మండంగి తిరుపతిరావు డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి ఘనంగా నిర్వహించుకోవాలి

**హొళగుంద ఎల్లో సింగం న్యూస్**
శ్రీ శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి ఘనంగా నిర్వహించుకోవాలని హొళగుంద మండలం గౌరవాధ్యక్షులు కాలిక ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ భక్త కనకదాస్ 538వ జయంతి సందర్భంగా ఆలూరు ని యోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో శనివారం జరుగబోయి శ్రీ శ్రీ భక్త కనకదాసు జయంతిని మాదాసి మాదారి కురువ కులస్తులందరూ ఐక్యంగా కలిసిమెలిసి ఘనంగా కనకదా జయంతిని జరుపుకోవాలని హొళగుందా మండలం గౌరవాధ్యక్షులు కాలిక ప్రసాద్ తెలిపారురాష్ట్ర ప్రభుత్వం 538 వ జయంతి జరుపుకోవడానికి ప్రత్యేక జీవ విడుదల చేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని విద్య సంస్థలలో అన్ని సచివాలయాల్లో కనకదా జయంతి నిర్వహించే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయాలనీ కోరారు, ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు



ఎస్కే గిరి,మాధసి కురువ సంగం ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య, గాదిలింగప్ప,వీరభద్రప్ప,మల్లికార్జున,ముద్దటమాగి, ఆనంద్,వీరేష్, మాదారి మాదాసి కురువ కులస్తులు పాల్గొన్నారు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in